ANN తెలుగు
Follow: @ANNTELUGU
31-01-2025
# మహా పత్రిక
శుక్రవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 60 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM


ఆర్థికభద్రతపై యువత ఆందోళన
మహా పత్రిక
ఆర్థికం
04
నిర్మలమ్మ పద్దుపై.. సకల వర్గాల ఆశలు
నేడు ఆర్థిక సర్వే.. రేపు బడ్జెట్
వ్యవసాయ, గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేసే అవకాశం
వరాలు కోరుకుంటున్న రియల్ రంగం
ఆదాయపుపన్ను స్లాబ్ లలో మార్పులపై వేతన జీవుల ఆశలు
ఆర్థికభద్రతపై యువతలో ఆందోళన
రియల్ ఎస్టేట్ రంగం ఆశలు
రియల్ ఎస్టేట్ రంగానికి అవసరమైన మార్పులు
ఆదాయపు పన్ను శ్లాబ్‌లలో...

టాప్ న్యూస్

## 20 లక్షల మంది ఉద్యోగులు ఔట్

- ట్రంప్ సంచలనం
- 8 నెలల జీతం ఇస్తాం.. రిజైన్ చేసి వెళ్లిపోండి
- ఉద్యోగులకు ట్రంప్ మెయిల్!
- ఫిబ్రవరి 6లోగా నిర్ణయం చెప్పాలని ఆదేశం



02

## ఏపీలో వాట్సప్ పాలన

- తొలుత 161 సేవలు
- ప్రారంభించిన మంత్రి లోకేష్



02

## జయలలిత ఆస్తులు తమిళనాడు ప్రభుత్వానికి బదిలీ చేయండి

- సీబీఐ కోర్ట్ ఆదేశం
- ఆస్తుల జప్తు నిర్ణయాన్ని సమర్థించిన న్యాయస్థానం



05



## ఫోన్లకే ఇంటర్ విద్యార్థుల హాల్ టికెట్లు

ఇంటర్ బోర్డు సరికొత్త ప్రయోగం

మిగతా 2లో



## సచివాలయంలో కలకలం

- నకిలీ ఐడీతో దొరికిన వ్యక్తి
- రెవెన్యూ శాఖలో ఉద్యోగినంటూ బిల్డప్
- నకిలీ ఐడీకి సహకరించిన డ్రైవర్
- ఇద్దరిపై కేసు నమోదు చేసిన పోలీసులు

మిగతా 2లో



## టేకాఫ్ అవుతుండగా కుప్పకూలిన విమానం

- 18 మంది మృతి
- దక్షిణ సూడాన్‌లో జరిగిన ఘటన

మిగతా 2లో

# స్థానిక సైరన్




## కులగణనపై రేవంత్ సర్కార్ స్పీడ్

ఫిబ్రవరి 7 అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

కుల గణన సర్వే కు ఆమోదం తెలుపనున్న అసెంబ్లీ.. పంచాయతీల్లో రిజర్వేషన్ల పెంపు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదముద్ర వేసే అవకాశం

ఆ వెంటనే ఎన్నికలకు వెళ్ళే యోచన.. దశలవారీగా ఎన్నికలు

తొలిదశలో ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో నిర్వహించే అవకాశం

**హైదరాబాద్, మహా:** స్థానిక ఎన్నికల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత వ్యూహాత్మకంగా వ్యవ హరిస్తోంది. పథకాల జాతరతో గ్రామాల్లో పరిస్థితిని ఎప్పటికపుడు అంచనా వేస్తూనే కీలకమైన ఎన్నికల దిశగా వ్యూహాలు రచిస్తోంది. ఇప్పటికే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ తెలంగాణలోని ఏడు ఉమ్మడి జిల్లాల్లో రాగా, ఇదే ఊపులో పంచాయతీని కూడా ముగిం చేస్తే ఎలా ఉంటుందని ప్రభుత్వం ఫీడ్ బ్యాక్ తెప్పిం చుకుంటోంది. స్థానిక రిజర్వేషన్లకు, కులగణన సర్వేకు ముడివేసిన ప్రభుత్వం కులగణన నివేదికకు ఆమోదముద్ర వేయాలని డిసైడ్ అయింది. ఫిబ్రవరి 5వ తేదీన తెలంగాణ కేబినెట్ భేటీ కానుండగా, కేబినెట్ మీటింగ్ లో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయా లు తీసుకోనుంది. భేటీలో కుల గణన సర్వే రిపోర్టు పై చర్చించి ఆమోద ముద్రం వేయనుంది. అలాగే ఫిబ్రవరి 7న ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి కులగణన నివేదికపై సభలో చర్చించి అనంతరం అసెంబ్లీ ఆమోద ముద్ర వేయనుంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన సర్వే నిర్వహించిన విషయం తెలిసిందే. ఈసర్వేను ఇప్పటికే పూర్తిగా అధికారులు ఫైనల్ నివేదికను రెడీ చేశారు. ఈ తుది నివేదికను అధికారులు ఫిబ్రవరి 2వ తారీఖున కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించను న్నారు. కులగణ సర్వే నివేదికపై మంత్రి వర్గ సబ్ కమిటీ చర్చించి తుది నివేదకను ఆమోదం కోసం కేబినేట్‌కు సమర్పించనుంది. ఫిబ్రవరి 5న కేబినెట్ ప్రత్యేక భేటీలో దీని గురించి చర్చించనున్నారు. కుల గణన నివేదికపై సభలో చర్చించి ఆ తర్వాత అసెంబ్లీ ఆమోదం తెలపనుంది.

మిగతా 2లో

### కోడ్‌లో కోడ్..

గతంలో కేసీఆర్ కూడా లోక్ సభ ఎన్నికల సమయంలో కోడ్ ఉన్నపుడే స్థానిక ఎన్నికల నిర్వహణ పూర్తిచేశారు. ఇక జిహెచ్ ఎంసి ఎన్నికల సమయంలోనైతే నామినేషన్లకు కూడా సమయం ఇవ్వకుండా రెండురోజుల్లోనే ఈ క్రతువు ముగించారు. ఇపుడు పంచాయతీ ఎన్నికలను దశలవారీగా నిర్వహించాలని భావిస్తున్న ప్రభుత్వం అందుకు తగ్గట్లుగానే కార్యాచరణను సిద్ధం చేస్తోంది.

## రిజర్వేషన్లు పెంచి స్థానిక ఎన్నికలు నిర్వహిస్తాం

ఫిబ్రవరిలో సూర్యాపేటలో రాహుల్ సభ

నక్సలైట్లు ప్రజాక్షేత్రంలోకి రావాలి

కేంద్రం నుండి నయాపైసా తేలే.. బిక్షాటన చేస్తున్నారు

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మా సత్తా చూపుతాం

చిట్ చాట్‌లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, మహా :** రిజర్వేషన్ల పెంపు తర్వాత స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. అధికార యంత్రాంగం వల్ల పథకాలు కొంత క్షేత్రస్థాయిలోకి వెళ్లడం ఆలస్యమైందని, తాము బీఆర్ఎస్ మాదిరిగా అబద్దాలు చెప్పి చేతులు ఎత్తేయడం లేదని ప్రజల వద్దకు వెళ్ళి సమాధానం చెబుతున్నామన్నారు. గురువారం గాంధీ భవన్ లో మీడియాతో చిట్ చాట్ నిర్వ హించిన ఆయన.. గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక ఎమ్మెల్యేల అభిప్రాయ ప్రకారం ఉంటుందన్నారు. అభ్యర్థుల షార్ట్ లిస్ట్ ఇప్పటికే ఏఐసీసీకి పంపించామని అధిష్టానానిదే తుది నిర్ణయం అన్నారు. అభ్యర్థుల ఎంపికపై వచ్చే నెల 3న సమావేశం నిర్వహిస్తామన్నారు. కుల సర్వే జరిగితే తమకు నష్టం జరుగుతుందని బీఆర్ఎస్, బీజేపీలు కుట్రలు చేశాయి కానీ కులగణన సం పూర్ణంగా పూర్తయిందన్నారు. కులగణన రిపోర్టు పై ఫిబ్రవరి 5న కేబినెట్ సబ్ కమిటీ సమావేశం ఉంటుందని చెప్పారు.

మిగతా 2లో



## మద్యం ప్రియులకు మరింత కిక్కు

- లిక్కర్ రేట్లు పెంచేందుకు సర్కార్ సిద్ధం
- కొత్త ధరలపై ఒకటి రెండు రోజుల్లో ప్రకటన
- లిక్కర్ కంపనీల వత్తిడియే కారణం
- ప్రీమియం బ్రాండ్ల రేట్లపై స్వల్ప వడ్డింపు
- దాదాపు 15 శాతం మేర పెరిగే అవకాశం

02

## ఉస్మానియా.. ఇంటర్నేషనల్

సీఎం రేవంత్ పట్టుదలతో పట్టాలెక్కిన నయా హాస్పిటల్

అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునిక నిర్మాణం

గతానికంటే భారీ వసతులు.. అత్యధిక డిపార్ట్ మెంట్లు

30 లక్షల స్క్వేర్ ఫీట్ల కెపాసిటీతో హాస్పిటల్ బిల్డింగ్స్

స్టాఫ్, మెడికల్ స్టూడెంట్స్ కోసం ప్రత్యేక భవనాలు

రూ.2 వేల కోట్లతో భారీ నిర్మాణం

నేడు సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభోత్సవం



03

## విద్యుత్ సామర్థ్యం పెంపులో రాష్ట్రం మరో ముందడుగు

హిమాచల్‌లోని హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులపై తెలంగాణ ప్రభుత్వం ఆసక్తి

బూట్ విధానంలో ప్రతిపాదనలు ఆహ్వానించిన హిమాచల్ ప్రభుత్వం

ఎంఓయూ పంపాలని హిమాచల్ సీఎంకు తెలిపిన డిప్యూటీ సీఎం

**మహా :** రాష్ట్ర విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొం దించడంలో తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సూచనలతో రాష్ట్ర అధికారుల ప్రయత్నాలు ఫలించాయి. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం బూట్ (బిల్డ్ ఓన్ ఆపరేట్ ట్రాన్స్ఫర్) విధానంలో 22 హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు ఆహ్వానించగా తెలంగాణ ప్రభుత్వ విద్యుత్ శాఖ అధికార బృందం హిమాచల్ ప్రదేశ్ ను సందర్శించి, ఆ ప్రతిపాదనను అధ్యయనం చేసి 100 మెగావాట్లకు పైబడి సామర్థ్యం గల ప్రాజెక్టులపై ఆసక్తిని వ్యక్తం చేసింది.

మిగతా 2లో



## ఆన్ గోయింగ్ పథకాలు ఆగే ప్రసక్తే లేదు


అతిత్వరలో పంచాయతీ ఎన్నికలు

ఇంతకంటే మంచి ప్రభుత్వాన్ని నేను చూడలేదు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిట్ చాట్



03




## ఫోన్ ట్యాపింగ్ కేసు

భుజంగరావు, రాధాకిషన్‌రావుకు హైకోర్టు బెయిల్

వివరాలు 2లో

## జీహెచ్ఎంసీ బడ్జెట్ రూ.8,440 కోట్లు

చర్చ లేకుండానే కౌన్సిల్ ఆమోదం

రసాభాసగా సమావేశం.. బీఆర్ఎస్ కార్పొరేటర్ల అరెస్ట్

ఉస్మానియా నిర్మించాల్సిందని బిజెపి డిమాండ్

వివరాలు 2లో



# ఏపీలో వాట్సాప్ పాలన

## తొలుత 161 సేవలు

### ప్రారంభించిన మంత్రి లోకేష్

**మహా, అమరావతి:** దేశంలో తొలిసారి ఏపీలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలు మొదలయ్యాయి. ఉండవల్లి నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు మంత్రి నారా లోకేశ్. ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు, వినతులు స్వీకరించేం దుకు, అవసరమైన సమాచారం చేరవేసే ఉద్దేశ్యంతో దీన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. తొలి దశలో 161 రకాల సేవలు, రెండో దశలు 300 రకాల సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. దీని కోసం అధికారిక వాట్సాప్ నెంబర్ 95523 00009 నెంబర్ ను ప్రభుత్వం కేటాయించింది. తొలి దశలో దేవాదాయ, ఇంధన, ఆర్టీసీ, రెవిన్యూ, మున్సిపల్ శాఖల్లో వాట్సాప్ సేవలు మొదలయ్యాయి. విద్యుత్ బిల్లులు, ఆస్తి పన్నుల వంటివి వాట్సాప్ ద్వారా చెల్లించవచ్చు. అలాగే ట్రేడ్ లైసెన్సులు, రెవిన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డులు, సర్టిఫికెట్లు, ఆర్టీసీ టికెట్ బుకింగ్, క్యానిల్, జర్నీ రిమైండర్, ట్రాకింగ్ సర్వీసు, రిఫండ్, ఫీడ్ బ్యాక్ వంటి సేవలు పొందవచ్చు.

# మద్యం ప్రియులకు మరింత కిక్కు

## లిక్కర్ రేట్లు పెంచేందుకు సర్కార్ సిద్ధం



- కొత్త ధరలపై ఒకటి రెండు రోజుల్లో ప్రకటన
- లిక్కర్ కంపనీల వత్తిడియే కారణం
- ప్రీమియం బ్రాండ్ల రేట్లపై స్వల్ప వడ్డింపు
- దాదాపు 15 శాతం మేర పెరిగే అవకాశం

**హైదరాబాద్, మహా :** మందు బాబులకు బ్యాడ్ న్యూస్ చెప్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. మద్యం ధరలు పెంచాలని రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నట్టు సమాచారం. మద్యం ధరల పెంపునకు సంబంధించిన అంశం ఇప్పటికే తెరపైకి రాగా ఈ విషయంపై త్రిసభ్య కమిటీని సీఎం రేవంత్ రెడ్డి నియమించిన విషయం తెలిసిందే. అయితే త్రిసభ్య కమిటీ సర్కారుకు ఇచ్చిన నివేదిక ప్రకారం మద్యం ధరలకు పెంచేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. ఒకటి రెండు రోజుల్లోనే ధరలను పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసే అవకాసాలున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిపోగా ఇప్పటికే మద్యం ధరల పెంపు విషయం పలుమార్లు తెరపైకి వచ్చింది. గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో మద్యం ధరలు పెంచకుండా పాత రేట్లతోనే వ్యాపారాలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో సదరు మద్యం తయారీ, సరఫరా చేస్తున్న కంపెనీలు లిక్కర్ రేట్లపై చాలా అసంతృప్తిగా ఉన్నట్టు తెలుస్తోంది. మద్యం ధరలు ఇప్పటికైనా పెంచాలంటూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నట్టు సమాచారం. బీర్ల ధరలు పెంచాలని, పెండింగ్ బిల్లులు కట్టాలంటూ యూనైటెడ్ బ్రూవరీస్ కంపెనీ గట్టిగానే డిమాండ్ చేసింది. తెలంగాణకు బీర్ల సరఫరా ఆపేస్తున్నామని లేఖ రాసి తమ అసహనాన్ని బహిరంగంగానే వ్యక్తం చేసింది. ఈ మేరకు మద్యం ధరల పెంపు అంశంపై రేవంత్ రెడ్డి సర్కార్ స్పందించింది. ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంపై స్పందించి మద్యం కంపెనీలపై కాస్త ఆగ్రహం కూడా వ్యక్తం చేశారు. మద్యం ధరల పెంపు అంశంపై త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశామని ఆ కమిటీ సూచనల మేరకు ధరల పెంపుపై ఓ నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు.

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ మద్యం కంపెనీలతో చర్చలు జరిపి వారి డిమాండ్లను సేకరించింది. కంపెనీల డిమాండ్లు, ప్రజల అవసరాలు, ప్రభుత్వ రాబడి లాంటి అంశాలను పరిగణలోకి తీసుకోవటమే కాకుండా ధరలు పెంచితే జనాల నుంచి వచ్చే స్పందనను దృష్టిలో పెట్టుకుని సర్కారుతో సమాలోచనలు చేస్తోంది. నాలుగేళ్లుగా ధరలు పెంచకపోవటం ఆయా కంపెనీలకు పెండిగ్ బకాయిలు చెల్లించకపోవటం లాంటి అంశాల నేపథ్యంలో మద్యం ధరలు పెంచాల్సిన అవసరం ఏర్పడినట్లు సర్కారుకు కమిటీ తెలిపినట్టు సమాచారం. మరోవైపు ధరలు ఏ విధంగా పెంచాలి, ఎంత పెంచాలన్న అంశాలపై కూడా కమిటీ నివేదిక కూడా ఇచ్చినట్టు తెలుస్తోంది. కమిటీ ఇచ్చిన సూచనలు, సమర్పించిన నివేదిక నేపథ్యంలో మద్యం ప్రియులకు కిక్కుదించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోంది. మద్యం ధరల పెంపునకు ఎక్సైజ్ శాఖ సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. అధికారులు ఇటీవలే ఈ అంశంపై చర్చించగా ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ధరలు పెరిగే అవకాశం ఉన్నట్టు టాక్ వినిపించింది. అయితే ప్రస్తుతం బయటకు వస్తున్న ట్రేడ్ వర్గాల సమాచారం మేరకు ప్రీమియం బ్రాండ్స్, బీర్లపై 15 శాతం పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇదే కోవలో కొంత అటూ ఇటుగా మిగతా బ్రాండ్ల ధరలు కూడా పెరిగే వీలుందని అధికార వర్గాల ద్వారా సమాచారం అందుతోంది.

# సచివాలయంలో కలకలం



## నకిలీ ఐడీతో దొరికిన వ్యక్తి

- రెవెన్యూ శాఖలో ఉద్యోగినంటూ బిల్డప్
- నకిలీ ఐడీకి సహకరించిన డ్రైవర్
- ఇద్దరిపై కేసు నమోదు చేసిన పోలీసులు

**హైదరాబాద్, మహా :** అనునిత్యం నిఘా నీడలో ఉండాల్సిన సచివాలయంలో భద్రతా లోపం తేటతెల్లమైంది. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, ఉన్నతాధికారులు, అనేక మంది నిత్య.ం రాకపోకలు సాగించే సచివాలయ భద్రతను స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్ పీఎఫ్) కు అప్పగించింది రాష్ట్ర ప్రభుత్వం, ఈ సిబ్బంది సచివాలయం భద్రతపై జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. కానీ తాజాగా సచివాలంలో వెలుగు చూసిన ఘటన కొంత కలకలం రేకెత్తించింది. సచివాలయంలో ఒక వ్యక్తి గత కొన్నాళ్ళుగా హాడావిడి చేస్తూ అటూ ఇటూ తిరుగుతూ కనిపిస్తున్నాడు. దీంతో ఆయా శాఖల అధికారులకూ అతని కదలికలపై అనుమానాలు వస్తున్నాయి. కానీ ఎవరిని కదిలిస్తే ఏమవుతుందో అన్న ఉద్దేశ్యంతో వారంతా అతడిపై నిఘా పెట్టి ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న సెక్రటేరియట్ సీఎస్ఓ దేవిదాస్ సదరు వ్యక్తి కదలికలపై ఇంటెలిజన్స్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో సదరు వ్యక్తిపై నిఘా ఉంచిన అధికారులు గురువారం సదరు వ్యక్తిని నిలదీసి ప్రశ్నించారు. అప్పటికీ ఏ మాత్రం బెదరని సదరు నకిలీ ఉద్యోగి తాను రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ను అని నిఘా అధికారులను దబాయించాడు. అంతే కాకుండా తన ఐడీ చూడాలంటూ వారికి ఇచ్చాడు. దీంతో ఐడీ కార్డు నకిలీదని తేల్చిన నిఘా అధికారులు అతడిని స్థానిక పోలీసులకు అప్పగించారు. రెవెన్యూ శాఖలో ఉద్యోగిగా ఫేక్ ఐడీ కార్డుతో చలామణి అవుతున్న వ్యక్తి ఖమ్మంకు చెందిన భాస్కర్ రావు అని పోలీసులు తేల్చారు. భాస్కర్ రావుకు సచివాలయంలో పని చేస్తున్న డ్రైవర్ రవి సహకరించి ఫేక్ ఐడీ కార్డు సృష్టించుకునేందుకు తోడ్పాటును అందించినట్లు తేలింది. దీంతో ఇద్దరిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# స్థానిక సైరన్

(మొదటి పేజీ తరువాయి)

అలాగే ఈ కేబినెట్ భేటీలోనే పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపైన కేబినెట్ చర్చించనున్నట్లు తెలుస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కేబినెట్ ఆమోద ముద్ర వేసి.. అనంతరం పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది.

**తొలిదశ అక్కడే**

ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాలు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలుగా ఉన్నాయి. ఆ మూడు జిల్లాల్లోనే ఏడుగురు మంత్రులు ఉన్నారు. 34మందిలో 32మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వారే. ఇక ఎమ్మెల్సీలు, ఎంపీలన్నీ కాంగ్రెస్సే. ఇలాంటిచోట రాజకీయాలకు అతీతంగా నిర్వహించే తొలిదశ పూర్తిచేసి ఆ తర్వాత రెండోదశకు వెళ్ళే ప్లాన్ లో కాంగ్రెస్ ఉన్నట్లు చర్చ జరుగుతోంది. మూడు విడతలుగా ఈ ఎన్నికలను పూర్తి చేసే ఆలోచనలో ఉంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనూ రెబెల్స్ బెడద తీవ్రంగా ఉండడంతో అభ్యర్థుల విషయంలో ఏకాభిప్రాయం సాధించలేక.. గెలిచినోడే మన పార్టీ అన్నట్లుగా వ్యవహారం ఉండేది. ఇపుడు అధికారపార్టీకి టికెట్ల కేటాయింపు సాహసమే అయినా ఇతరత్రా పదవుల్లో సర్దుబాటు చేసేందుకు వీలుగా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్ళాలని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఖమ్మం, నల్లగొండ, వరంగల్ విజయాలతో మిగతా జిల్లాల్లో వార్ వన్ సైడ్ అనేలా.. ప్లాన్ చేసుకుని ముందుకు వెళ్తారన్న టాక్ వినబడుతోంది.

# జీహెచ్ఎంసీ బడ్జెట్ రూ.8,440 కోట్లు

## చర్చ లేకుండానే కౌన్సిల్ ఆమోదం.. రసాభసగా సమావేశం

### బిఆర్ఎస్ కార్పోరేటర్ల అరెస్ట్.. ఉస్మానియా నిర్మించొద్దని బిజెపి డిమాండ్

**హైదరాబాద్ సిటీ, మహా:** జీహెచ్ఎంసీ 2025 2026 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ఆమోదంపై సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముందు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, రతన్ టాటాకు కౌన్సిల్ నివాళులు అర్పించింది. అనంతరం మేయర్ విజయలక్ష్మి సభలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేశారు. సీఎం వ్యాఖ్యలతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ మేయర్ పోడియాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించారు. వారికి కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకుని, ప్లకార్డులు చింపేశారు. దీంతో ఇరు పార్టీల కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో సభలో ఎలాంటి చర్చలు లేకుండానే బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. బడ్జెట్ ఆమోదం తర్వాత మేయర్ సభను 10 నిమిషాలు వాయిదా వేశారు. 20252026 ఆర్థిక సంవత్సరానికి రూ.8,440 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం తెలిపారు. కాగా బీజేపీ కార్పొరేటర్లు భిక్షాటన చేస్తూ జీహెచ్ఎంసీ కార్యాలయానికి వచ్చారు. గోషామహల్ స్టేడియాన్ని కూల్చొద్దని, ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించొద్దు అంటూ నినాదాలు చేశారు. ఉస్మానియా ఆసుపత్రి వెనకాల ఉన్న ప్రాంతంలోనే కొత్త ఆసుపత్రిని నిర్మించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ సమావేశం దృష్యా జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**బీఆర్ఎస్ కార్పోరేటర్ల సస్పెండ్**

జీహెచ్ఎంసీ సర్వసభ్య సమావేశంలో రసాభాస నెలకొంది. బడ్జెట్ ఆమోదం తర్వాత ప్రజా సమస్యలపై చర్చించాలని భారాస పట్టుబట్టింది. ఈక్రమంలో కాంగ్రెస్, భారాస కార్పొరేటర్లకు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో భారాసకు చెందిన నలుగురు కార్పొరేటర్లను మార్షల్స్ బయటకు తీసుకెళ్లారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. దీన్ని నిరసిస్తూ మిగతా భారాస కార్పొరేటర్లు మేయర్ పోడియాన్ని చుట్టుముట్టి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదుపులోకి తీసుకున్న కార్పొరేటర్లను మళ్లీ తీసుకువచ్చి సభను నిర్వహించాలన్నారు. ప్రశ్నోత్తరాలు నిర్వహించి ప్రజా సమస్యలపై చర్చించాలని చెప్పారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. మేయర్ ప్రజా సమస్యలపై చర్చిద్దామని సర్దిచెప్పినా భారాస కార్పొరేటర్లు పట్టువీడలేదు. ఈక్రమంలో ఆమె అసహనం వ్యక్తంచేస్తూనే మార్షల్స్ తీసుకెళ్లిన కార్పొరేటర్లను తిరిగి సభలోకి తీసుకురావాలని పోలీసులను ఆదేశించారు. మరోవైపు ఆ నలుగురు కార్పొరేటర్లు లోనికి రావడానికి నిరాకరించడంతో వాగ్వాదం జరిగింది. దీంతో భారాస కార్పొరేటర్లందరినీ మేయర్ సస్పెండ్ చేశారు. వారిని మార్షల్స్ బయటికి పంపించగా జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.




# విద్యుత్ సామర్థ్యం పెంపులో రాష్ట్రం మరో ముందడుగు



(మొదటి పేజీ తరువాయి)

ఇందుకు సంబంధించి హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వము ఎంఓయూపై సంతకం చేసి త్వరితగతిన పంపితే తగు చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇందుకు సంబంధించి గురువారం హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ విందర్ సింగ్ సఖుతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం బూట్ విధానంలో 22 హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలను ఆహ్వానించిన నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వ విద్యుత్ శాఖకు చెందిన అధికారుల బృందం హిమాచల్ ప్రదేశ్‌ను సందర్శించింది. ఈ సందర్భంగా, వారు హిమాచల్ ప్రదేశ్ విద్యుత్ శాఖ కార్యదర్శితో సమావేశమై చర్చలు జరిపారు. అలాగే, సెలీ హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టు (400 మెగావాట్లు) మరియు మియార్ హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టు (120 మెగావాట్లు) ప్రాంతాలను పరిశీలించారు. తమ అధ్యయనంలో, 100 మెగావాట్లకు పైబడి సామర్థ్యం గల ప్రాజెక్టులపై ఆసక్తి వ్యక్తం చేయాలని సిఫారసు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం ఢిల్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, విద్యుత్ శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాతో కలిసి, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ విందర్ సింగ్ తో సమావేశమయ్యారు. హిమాచల్ ప్రభుత్వ అధికారుల సమక్షంలో, తెలంగాణ ప్రభుత్వం సెలీ (400 మెగావాట్లు) మరియు మియార్ (120 మెగావాట్లు) హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టులపై ఆసక్తిని వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా అధికారికంగా ఒక లేఖను సమర్పించింది. ఈ సందర్భంగా ఎంఓయూ ముసాయిదాను పంపించాలని డిప్యూటీ సీఎం భట్టి హిమాచల్ సీఎంను కోరారు. ఈ ఒప్పందంపై తెలంగాణ ప్రభుత్వం తగిన పరిశీలన చేసిన అనంతరం త్వరితగతిన ఎంఓయూపై సంతకం చేసే విధంగా చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే హైడ్రో ఎలక్ట్రిక్ విద్యుత్ తెలంగాణ రాష్ట్రానికి సరఫరా అవుతుంది. ఫలితంగా ప్రస్తుత రాష్ట్ర అవసరాలు మరియు భవిష్యత్ విద్యుత్ డిమాండ్లను తీర్చేందుకు విద్యుత్ సరఫరా సామర్థ్యం మరింత బలపడేందుకు ఉపయోగపడుతుంది.

# రిజర్వేషన్లు పెంచి స్థానిక ఎన్నికలు నిర్వహిస్తాం

(మొదటి పేజీ తరువాయి)




సీఎం రేవంత్ రెడ్డి తన నివాసం లేదా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచే సమీక్షలు నిర్వహిస్తున్నారన్న విమర్శలను మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. సమయాన్ని బట్టి సీఎం ఇంటి దగ్గర సమీక్ష చేస్తారు అందులో తప్పేముందని ప్రశ్నించారు. సచివాలయం కూల్చి మళ్లీ కట్టాల్సిన అవసరం ఏమొచ్చిందో బీఆర్ఎస్ సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ సోషల్ మీడియాపై ఈ సందర్భంగా పీసీసీ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. మా సోషల్ మీడియా టీమ్ కొంత వీక్ ఉంది.. బలోపేతం చేస్తామన్నారు. జనాలు ఎవరు ఫాం హౌజ్ పాలన కోరుకోరని, మానుప్యులేట్ సర్వేలు జరుగుతున్నాయన్నారు.

**సూర్యాపేటలో రాహుల్ గాంధీ సభ**

ఫిబ్రవరి రెండో వారంలో సూర్యాపేట జిల్లాలో రాహుల్ గాంధీ సభ నిర్వహించబోతున్నామని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. పటాన్ చెరు కాంగ్రెస్ వివాదంపై కమిటీ నివేదిక ఇంకా రాలేదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కమిటీ ముందుకు రావాల్సి ఉందన్నారు. సమస్య సామరస్య పూర్వకంగా పరిష్కారం అవుతుందని చెప్పారు. ఎమ్మెల్యేలు, మంత్రులు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ జాతీయ నాయకులు సోనియా గాంధీ, ఖర్గే, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు పెట్టుకుంటే బాగుటుందన్నారు. కేసీఆర్ నీ ఉద్యమకారుడిగా గౌర విస్తారు..అభిమానిస్తారు. వైఎస్ ఆర్ కు కూడా అపారమైన అభిమానులు ఉన్నారన్నారు. మావోయిస్ట్ లు జనజీవన స్రవంతిలో కలవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుందిని, నక్సలైట్లు ప్రజా క్షేత్రం లో కి రావాలని పిలుపునిచ్చారు.

## కేంద్రం నుండి నయా పైసా తేలే

త్వరలో జరగబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని, ఈసారి తమ సత్తా ఏంటో చూపిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ మీటింగ్ కు బీజేపీ సభ్యులు బిక్షాటన చేస్తూ వచ్చారు. కానీ కేంద్రం నుంచి హైదరాబాద్ కు నయా పైసా తీసుకురాని ఇద్దరు కేంద్ర మంత్రులు మన రాష్ట్రంలో ఉన్నారని విమర్శించారు. జీహెచ్ఎంసీ పరిధిలో చాలా మంది మేధావులు ఉంటారు. మెట్రో విస్తరణ పనులు, ఫోర్త్ సిటీ, హైడ్రా,మూసి ప్రక్షాళనతో మాకు పెట్టుబడులు వచ్చాయని, తెలంగాణలో రియల్ ఎస్టేట్ బూమ్ పడిపోలేదన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఈసారి కాంగ్రెస్ సత్తా అంటే ఏంటో చూపిస్తామని అన్నారు.

# టేకాఫ్ అవుతుండగా కుప్పకూలిన విమానం

## 18 మంది మృతి.. దక్షిణ సూడాన్‌లో జరిగిన ఘటన

**మహా:** దక్షిణ సూడాన్లో చిన్న విమానం కుప్పకూలి ఇద్దరు పైలట్లు సహా 18మంది మృతి చెందారు. మృతుల్లో ఎక్కువ మంది సూడాన్కు చెందినవారు ఉన్నారని, ఇద్దరు చైనీయులు, ఒక భారతీయుడు ఉన్నారని ఐరాస అనుబంధ రేడియో మిరాయ వెల్లడించింది. చైనా చమురు సంస్థ గ్రేటర్ పయనీర్ ఆపరేటింగ్ కంపెనీ అద్దెకు తీసుకొన్న ఈ విమానంలో ఇద్దరు పైలట్లు సహా 21 మంది ఉన్నారు.మృతులంతా కార్మికులు. సూడాన్ రాజధాని జుబాలో ఉన్న అంతర్జాతీయ విమానాశ్రయం వెళ్లేందుకు, ఆయిల్ ఫీల్డ్ నుంచి టేకాఫ్ అవుతున్న సమయంలో విమానం ఒక్కసారిగా కుప్పకూలింది. విమానం కూలిపోవడానికి కారణాలేంటో వెంటనే తెలియలేదు. మృతుల గుర్తింపులను కూడా అధికారులు ఇంకా వెల్లడించలేదు. 2011లో సూడాన్ నుంచి స్వాతంత్ర్యం సాధించిన దక్షిణ సూడాన్ ఈ ప్రాంతంలో ప్రధాన చమురు ఉత్పత్తిదారుగా ఉంది.

# ఫోన్లకే ఇంటర్ విద్యార్థుల హాల్ టికెట్లు

## ఇంటర్ బోర్డు సరికొత్త ప్రయోగం



**హైదరాబాద్, మహా:** తెలంగాణ ఇంటర్ బోర్డు సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. విద్యార్థుల హాల్ టికెట్లను నేరుగా విద్యార్థులు ఇచ్చిన ఫోన్ నంబర్లకే పంపుతోంది. ఇప్పటికే ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు హాల్ టికెట్లు పంపించింది. త్వరలో రెండవ సంవత్సరం విద్యార్థులకు కూడా పంపనుంది. విద్యా శాఖ పంపిన లింక్‌పై క్లిక్ చేసి హాల్ టికెట్‌ను డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. డౌన్‌లోడ్ చేసుకునేందుకు సమస్యలు తలెత్తితే కళాశాలకు వచ్చి సమస్య తెలియజేయాలని పేర్కొంది. అయితే, గతంలో కాలేజీలకు హాల్ టికెట్లను పంపించేది. విద్యార్థులు తమ తమ కళాశాలలకు వెళ్లి హాల్ టికెట్లను తీసుకునేవారు. ఆ తర్వాత వెబ్‌సైట్‌లో పెట్టి డౌన్‌లోడ్ చేసుకోవాలనేవారు. ఇక మార్చి 5వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది సుమారు 9.50 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. ఈ పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సమయానికి పూర్తి చేయాలని అధికారులను విద్యా శాఖ ఆదేశించింది. ఈ విధానం ద్వారా ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షల సమయంలో మరింత సౌకర్యంగా ఉంటుంది. ఈ విధానం మొదటిసారి అమలు అవ్వడంతో, అధికారులు విద్యార్థుల మొబైల్ ఫోన్ నంబర్లు సేకరించి, వారు ఇచ్చిన నంబర్లకు లింక్ పంపిస్తున్నారు. హాల్ టికెట్ల పంపిణీ విధానంలో వచ్చిన ఈ మార్పులు, విద్యార్థులకు సమయాన్ని ఆదా చేయడంతో పాటు, విద్యార్థులలో విశ్వాసం, సౌకర్యాన్ని పెంచుతాయని పేర్కొంది.

# జయలలిత ఆస్తులు తమిళనాడు ప్రభుత్వానికి బదిలీ చేయండి

## సీబీఐ కోర్ట్ ఆదేశం

**మహా, చెన్నై:** తమిళనాడు మాజీ సీఎం, దివంగత నటి జయలలితకు చెందిన జప్తు చేసిన ఆస్తులన్నింటినీ ఆ రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని సీబీఐ కోర్ట్ ఆదేశించింది. జయలలిత మేనకోడలు జె.దీప, మేనల్లుడు జె.దీపక్ దాఖలు చేసిన పిటిషన్ను జనవరి 1న కర్ణాటక హైకోర్ట్ తోసిపుచ్చిన తరువాత సీబీఐ కోర్ట్ ఈ ఆదేశాలు జారీ చేసింది. జయలలిత అదాయవనరులకు మించి ఆస్తులు కూడబట్టిన కేసులో దోషిగా తేలారు. కానీ 2016తో ఆమె మరణించిన తరువాత ఆ కేసు విచారణను కోర్టు నిలిపివేసింది. అయితే ఆమె ఆస్తుల జప్తును సుప్రీంకోర్ట్ సమర్థించింది. అయితే జయలలితపై ఉన్న కేసును కొట్టివేసినందున, ఆమె ఆస్తులను జప్తు చేయకూడదని ఆమెకు చెందిన బంధువులు వాదించారు. అయితే ప్రత్యేక కోర్ట్ ఈ కేసులో ఇతరులను దోషులుగా నిర్ధారించిందని, అందువల్ల ఆస్తుల జప్తు చెల్లుబాటు అవుతుందని హైకోర్ట్ తీర్పు ఇచ్చింది. చెన్నైలోని పోయెస్ గార్డెన్లోని జయలలిత నివాసం వేద నిలయం, డీఏ కేసుతో ముడిపడి ఉన్న అనేక భూములు, ఎస్టేట్లు ఉన్నాయి. అలాగే ఆమె పేరుమీదున్న బ్యాంక్ డిపాజిట్లు, ఇతర ఆస్తులు ఉన్నాయి. ఇవికాక బంగారు ఆభరణాలు ఉన్నాయి. హైదరాబాద్ లో కూడా జయలలితకు పలు ఆస్తులున్నాయి.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావు, రాధాకిషన్‌రావుకు హైకోర్టు బెయిల్

**హైదరాబాద్, మహా:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా ఉన్న మాజీ అదనపు ఎస్పీ భుజంగరావు, మాజీ డీసీపీ రాధాకిషన్‌రావుకు బెయిల్ మంజూరైంది. తెలంగాణ హైకోర్టు వీరికి బెయిల్ మంజూరు చేసింది. రూ.లక్ష చొప్పున 2 ష్యూరిటీలు, పాస్‌పోర్టులు సమర్పించాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. దర్యాప్తునకు సహకరించాలని హైకోర్టు వారికి స్పష్టం చేసింది. రాధాకిషన్ రావు, అంతకు ముందు ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు రాధాకిషన్ రావు, భుజంగరావుకు బెయిల్ మంజూరు చేయవద్దని పోలీసుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు హైకోర్టులో వాదించారు. వీరు చాలా మంది రాజకీయ నాయకుల ఫోన్లు, కొంత మంది జడ్జిల ఫోన్లనూ ట్యాప్ చేశారని తెలిపారు. దానికి సంబంధించిన వివరాలు ఉన్నాయని తెలిపారు. ఇరువైపు వాదనలు ఉన్న హైకోర్టు వీరికి బెయిల్ మంజూరు చేసింది.రూ.లక్ష చొప్పున 2 ష్యూరిటీలు, పాస్‌పోర్టులు సమర్పించాలని ఆదేశించింది.

# ఉస్మానియా.. ఇంటర్నేషనల్

## సీఎం రేవంత్ పట్టుదలతో పట్టాలెక్కిన నయా హాస్పిటల్

అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునిక నిర్మాణం

గతానికంటే భారీ వసతులు.. అత్యధిక డిపార్ట్ మెంట్లు

30 లక్షల స్క్వేర్ ఫీట్ల కెపాసిటీతో హాస్పిటల్ బిల్డింగ్స్

స్టాఫ్, మెడికల్ స్టూడెంట్స్ కోసం ప్రత్యేక భవనాలు

రూ.2 వేల కోట్లతో భారీ నిర్మాణం

నేడు సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభోత్సవం



**హైదరాబాద్, మహా:** అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యాధునిక టెక్నాలజీతో కొత్త ఉస్మానియా హాస్పిటల్‌ను రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి రానుంది. 26ఎకరాల స్థలంలో నూ.2వేల కోట్లతో భారీ ఆస్పత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం శంఖుస్థాపన చేయనున్నారు. 26.30 ఎకరాల విస్తీర్ణంలో, 32 లక్షల స్క్వేర్ ఫీట్ సామర్థ్యంతో విశాలమైన హాస్పిటల్ భవనాలు అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఈ హాస్పిటల్ మొత్తం 2 వేల పడకలు అందుబాటులో ఉండనుండగా, ప్రస్తుతం ఉన్న ఉస్మానియా హాస్పిటల్‌లో 22 డిపార్ట్‌మెంట్లు ఉండగా, అదనంగా మరో 8 డిపార్ట్‌మెంట్లు కొత్త ఉస్మానియాలో ప్రారంభించనున్నారు. హాస్పిటల్‌లో ప్రతి గదిలోకి గాలి, వెలుతురు వచ్చేలా హాస్పిటల్ భవనాలను డిజైన్ చేయించగా, ముఖ్యమంత్రి దీనిపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. దేశంలోనే అత్యంత విశాలమైన పార్కింగ్ వ్యవస్థ కలిగిన హాస్పిటల్‌గా ఉస్మానియా రికార్డుల్లోకి ఎక్కబోతున్నది. అంతర్జాతీయ ప్రమాణాలు, అత్యాధునిక టెక్నాలజీ, వసతులతో కూడిన మార్చురీని నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు.


### నర్సింగ్, డెంటల్, ఫిజియో థెరపీ కాలేజీలు

కొత్త ఉస్మానియాలో నర్సింగ్, డెంటల్, ఫిజియో థెరపీ కాలేజీలు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి దామోదర తెలిపారు. స్టూడెంట్ల కోసం హాస్పిటల్ ఆవరణలోనే హాస్టల్స్‌ను నిర్మిస్తున్నామన్నారు. 750 సీట్లతో కూడిన భారీ ఆడిటోరియం అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. ప్రతి డిపార్ట్‌మెంట్ కోసం స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్‌తో కూడిన ఆపరేషన్ థియేటర్లు, పోస్ట్ ఆపరేటివ్ వార్డులు, ఐసీయూ వార్డులు అందుబాటులో ఉంటాయన్నారు. కిడ్నీ, లివర్, స్కిన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ల కోసం అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగం కొత్త ఉస్మానియాలో అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. పేషెంట్ల సహాయకుల కోసం ఆస్పత్రి ఆవరణలోనే ధర్మశాలను నిర్మించబోతున్నామని మంత్రి వెల్లడించారు. ఇక్కడ ఉచిత భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. హాస్పిటల్ సానిటేషన్, టాయిలెట్ల నిర్వాహణ కోసం ప్రత్యేక వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తామని, కార్పొరేట్ హాస్పిటల్స్ స్థాయిలో కొత్త ఉస్మానియా ఉంటుందన్నారు. ఫైర్ స్టేషన్, పోలీస్ అవుట్ పోస్ట్ కూడా కొత్త ఉస్మానియాలో అందుబాటులో ఉంటాయన్నారు

# 20 లక్షల మంది ఉద్యోగులు ఔట్

**ట్రంప్ సంచలనం.. 8నెలల జీతం ఇస్తాం.. రిజైన్ చేసి వెళ్లిపోండి**

**ఉద్యోగులకు ట్రంప్ మెయిల్!.. ఫిబ్రవరి 6లోగా నిర్ణయం చెప్పాలని ఆదేశం**



**మహా, స్పెషల్ డెస్క్:** సంచలనాల ట్రంప్ ఈసారి ఉద్యోగులపై పడ్డాడు. ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా బైఅవుట్‌ను ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమాణాలు, ప్రవర్తన, అనుకూలతలను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈమేరకు అమెరికా ప్రభుత్వానికి చెందిన ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ నుంచి ఒక మెమోను జారీ చేశారు. దీనిపై ఒక ఈ మెయిల్ కూడా 20 లక్షల మంది ఉద్యోగులకు అందింది.

**వాళ్లకి ఒకేసారి 8 నెలల జీతం**

స్వచ్ఛందంగా ఉద్యోగాలను వదులుకుంటే ఎనిమిది నెలల వేతనాన్ని ఏకకాలంలో చెల్లిస్తారనేది ఆ మెమో, ఈ మెయిల్‌ల సారాంశం. దీనిపై వచ్చే వారం (ఫిబ్రవరి 6)లోగా ఓ నిర్ణయానికి రావాలని ప్రభుత్వ ఉద్యోగులకు సూచించారు. ఉద్యోగాలు మానేద్దామని భావించేవారు ఈ ఆఫర్‌ను ఎంచుకోవచ్చని తెలిపారు. ఈ వివరాలను అధ్యక్షుడు ట్రంప్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ' (డోజ్) సలహా మండలి సభ్యుడు కేటీ మిల్లర్ ధ్రువీకరించారు. దీనిపై ఆయన ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ పెట్టారు.

**బైఔట్ ఆఫర్ వినియోగించుకోండి**

కరోనా సంక్షోభ కాలం తర్వాత చాలామంది ఉద్యోగులు రిమోట్ విధానంలో పని చేస్తున్నారు. వారంతా వారానికి ఐదు రోజులు ఆఫీసులకు రావాల్సిందే అని ట్రంప్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆఫీసుకు వచ్చి ఉద్యోగం చేయడం ఇష్టం లేని వారు బైఅవుట్ ఆఫర్‌ను వినియోగించుకోవాలని నిర్దేశించింది. దాదాపు 1015 శాతం మంది ప్రభుత్వ ఉద్యోగులు ఈ ఆఫర్‌ను ఎంచుకుంటారని అంచనా వేస్తున్నారు. ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తయితే అమెరికా ప్రభుత్వ వార్షిక ఖర్చులు ఏటా 100 బిలియన్ డాలర్ల దాకా తగ్గుతాయని అంటున్నారు. ఓవైపు అమెరికా ప్రభుత్వం నుంచి నిధుల విడుదలను, రుణాల మంజూరును నిలిపివేసిన వేళ బైఅవుట్ ఆఫర్‌పై ట్రంప్ ప్రకటన చేయడం గమనార్హం. అమెరికాలోని పలు స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలపై ఈ నిర్ణయాల ప్రభావం ఉంటుంది.

### సగానికిపైగా తగ్గింపే

**గతేడాది చివరి నాటికి అమెరికాలో దాదాపు 30 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. దేశంలోని అన్ని రంగాల ఉద్యోగుల్లో ఇది 1.9శాతానికి సమానం. ప్యూ రీసెర్చ్ సెంటర్ గణాంకాల ప్రకారం ఒక్కో ప్రభుత్వ ఉద్యోగి సగటున 12 ఏళ్లపాటు పని చేస్తాడు. తాజాగా ట్రంప్ ఆఫర్‌ను కొద్ది మంది ఆమోదించినా, అది అమెరికా పాలనా వ్యవస్థ, ఆర్థికవ్యవస్థలపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. ప్రత్యేకించి ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, నీటి పరీక్షల విభాగం, వైమానిక రంగం, నిత్యావసర వస్తువుల రక్షణకు సంబంధించిన ఉద్యోగుల సంఖ్య తగ్గుతుందని భావిస్తున్నారు.**

### తుదిదశకు కాళేశ్వరం విచారణ

**హైదరాబాద్, మహా :** తుది దశకు కాళేశ్వరం కమిషన్ విచారణ చేరింది. ఇంజనీరింగ్ అధికారులతో మొదలు నిర్మాణ సంస్థల వరకు విచారణ పూర్తి కాగా, మరో విడత విచారణ మిగిలి ఉంది, మార్చిలో తుది నివేదిక ఇచ్చేందుకు జస్టిస్ చంద్రఘోస్ కమిషన్ కసరత్తు చేస్తున్నది. ఫిబ్రవరి నెలాఖరులో నాటి ప్రభుత్వంలో ఉన్న కెసిఆర్, హరీష్‌రావు, ఈటల రాజేందర్‌ను విచారణకు కమిషన్ పిలవాల్సిఉన్నది. ఇప్పటి వరకు జరిగిన విచారణ వివరాలతో డ్రాఫ్ట్ రిపోర్టు కమిషన్ సిద్ధం చేసింది. దాదాపు 300 పేజీలతో రిపోర్టు సిద్ధం అయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే విచారించిన పలువురు ఐఏఎస్ అధికారులను మరోమారు కమిషన్ విచారించనుంది.

### ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి
- నేడు మొగలిగిద్ద ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం
- ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి



**షాద్ నగర్, జనవరి 30 మహా:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొగలిగిద్ద పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లను చేయాలాని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఆదేశించారు. గురువారం షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరుక్ నగర్ మండలం, మొగలిగిద్ద గ్రామంలో నేడు శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు సంబంధించిన సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ తో కలిసి సభా ప్రాంగణం, తదితర వేదిక ఏర్పాటులను పర్యవేక్షించారు. మొగలిగిద్ద ప్రభుత్వ పాఠశాల 15వ వార్షికోత్సవ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల కోసం ప్రతి అధికారికి కేటాయించిన విధులను పొరపాట్లకు జరగకుండా నిర్వర్తించాలన్నారు. సభకు వచ్చే పూర్వ విద్యార్థులు, ప్రజలు, నాయకులు తదితరులకు సౌకర్యాల విషయంలో ఏలాంటి పొరపాట్లు జరుగకుండా చూడాలని అధికారులకు తెలియజేశారు. సభకు వచ్చే పౌరులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కార్యక్రమం విజయవంతం చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వాహనాల పార్కింగ్, సభా వేదిక, పాఠశాలలో ముఖ్యమంత్రి సందర్శన తదితర ఏర్పట్లపై ప్రత్యేకంగా పరిశీలించారు.



### జాబ్ మేళాలో ఫాక్స్ కాన్ కంపెనీకి 55 మంది ఎంపిక

**నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి**

**ఇబ్రహీంపట్నం, జనవరి 30 మహా:** ప్రపంచ ఎలక్ట్రాన్ దిగ్గజ కంపెనీలలో ఒకటైన ఫాక్స్ కాన్ కంపెనీ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని కొంగరకలాన్ లో ఏర్పాటు చేయడం, స్థానికంగా ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది. ఈ సదా అవకాశాన్ని నిరుద్యోగులు అందిపుచ్చుకోవాలి. ఈనెల 26న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం మరియు ఆదిత్య ఎంటర్ప్రైజెస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో దాదాపు 55 మంది ఫాక్స్ కాన్ కంపెనీకి ఎంపికైనట్లు ఆదిత్య ఎంటర్ప్రైజెస్ ప్రతినిధులు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాధిక అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 26న నిర్వహించిన జాబ్ మేళాకు హాజరు కాలేకపోయిన నిరుద్యోగులు వారు తమ అర్హత ధ్రువపత్రాలతో ఆదిత్య ఎంటర్ప్రైజెస్ ప్రతినిధులను సంప్రదించి వారు నిర్ణయించిన తేదీల్లో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 9989548112 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్, కెరీర్ గైడెన్స్ ఆఫీసర్ రవికుమార్, జాబ్ మేళా సమన్వయకర్త శ్రీనివాస్, అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బల్దియాలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం



**వరంగల్, మహా:** జాతిపిత మహాత్మా గాంధీ 77 వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా తో పాటు వివిధ విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది నివాళులు అర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భం గా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన నాయకులలో బాపూజీ అగ్ర గణ్యులని సత్యం,అహింస విధానాలు మహాత్ముడు నమ్మే మూలా సిద్ధాంతాలని సహాయనిరాకరణ, సత్యాగ్రహం గాంధీ ఆయుధాలని జాతి సమగ్రతను, ఐక్యతను చాటేందుకు ఆయన అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శనీయమని 200 సంవత్సరాల బ్రిటిష్ పాలనను ఎదిరించి పోరాడిన ఘనత గాంధీజీకి దక్కుతుందని మహాత్ముడు చూపిన అహింస మార్గం అందరికీ అనుసరణీయం అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏం హెచ్ ఓ డా.రాజేష్ జేఏఓ లు సరిత జగదీశ్వరి సూపరింటెంట్ లు బాకం సంతోష్ దేవేందర్ రవి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న బీఆర్ఎస్

**మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్**

**హైదరాబాద్, మహా:** జీహెచ్ఎంసీ బడ్జెట్ సమావేశాలను బీఆర్ఎస్ అడ్డుకోవడం రాజ్యాంగాన్ని అపహస్యం చేయడమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం హైదరాబాద్ నగరం అభివృద్ధిలో పరుగులు పెడుతోందని అన్నారు. నగరం బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడేందుకు సీఎం, మంత్రులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారని తెలిపారు. మేయర్ విజయలక్ష్మి పై అవిశ్వాసం పెట్టే హక్కు అందరికీ ఉంటుందని, కానా.. ఆ అవిశ్వాసాన్ని ఎదుర్కోనే సత్తా తమకు ఉందని ప్రధాన ప్రతిపక్షానికి సవాల్ విసిరారు. బడ్జెట్ సమావేశాన్ని అడ్డుకోవడం హైదరాబాద్ నగర అభివృద్ధిని అడ్డుకోవడమేనని, ఇదేనా కేసీఆర్ నేర్పించింది అంటూ మండిపడ్డారు. గత పదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి ఇప్పుడు జరుగుతున్నందుకు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కడుపు మంటగా ఉన్నట్లుందని సెటైర్లు వేశారు.

### ఆన్ గోయింగ్ పథకాలు ఆగే ప్రసక్తే లేదు

**అతిత్వరలో పంచాయతీ ఎన్నికలు**


- ఇంతకంటే మంచి ప్రభుత్వాన్ని నేను చూడలేదు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిట్ చాట్

**హైదరాబాద్, మహా:** పథకాలపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తున్నదని, ఆన్ గోయింగ్ పథకాలు ఆగే ప్రసక్తే లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మీడియాతో చిట్ చాట్ చేసిన ఆయన 40 ఏళ్ల రాజకీయ అనుభవంతో క్రెడిబిలిటీ ఉన్న నాయకునిగా చెబుతున్నానన్నారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారంతో ఎవరు ఆందోళన చెందన్నారు. ఇంతకంటే మంచి పాలన ఇంతవరకు నేను చూడలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో మంచి బాధ్యతాయుతమైన పరిపాలన అందిస్తున్నదన్నారు. ఇన్ని పథకాలు తక్కువ వ్యవధిలో ఎవరు అమలు చేయలేదన్నారు. పంచాయతీ ఎన్నికలను అతి త్వరలో నిర్వహిస్తామని, ప్రజలందరికీ అన్ని పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వరుసగా ఏడుసార్లు గెలిచిన వ్యక్తిని తానన్నారు. క్యాబినెట్ విస్తరణ సీక్రెట్... ఇప్పుడే చెప్పలేమన్నారు.

### కేంద్ర బడ్జెట్‌కు ముందు కాంగ్రెస్ సంచలన నివేదిక

**రియల్ స్టేట్ ఆఫ్ ది ఎకానమీ 2025 పేరుతో విడుదల**

**దేశంలో ద్రవ్యోల్బణం పెరగుతోంది : కేంద్ర మాజీ ఆర్థికమంత్రి చిదంబరం వ్యాఖ్యలు**



**ఢిల్లీ, మహా:** కేంద్రం 202526 ఆర్థిక సంవత్సరానికి గానూ బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఓ నివేదికను విడుదల చేసింది. ఆర్థిక వ్యవస్థ విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తప్పుబడుతూ 'రియల్ స్టేట్ ఆఫ్ ది ఎకానమీ 2025' పేరిట నివేదికను పార్టీ విడుదల చేసింది. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి అంశాలను ప్రస్తావించింది. మాజీ ఎంపీ రాజీవ్ గౌడ, ఆయన బృందం రూపొందించిన ఈ నివేదికను పార్టీ కేంద్ర కార్యాలయంలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఆర్థిక మంత్రి పి చిదంబరం విడుదల చేశారు. ఆర్థిక వ్యవస్థ గురించి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో యువతకు తగిన ఉద్యోగావకాశాలు లేవని, ద్రవ్యోల్బణం పెరగుతోందని చిదంబరం వ్యాఖ్యానించారు. ఆదాయంలో అసమానతలు పెరుగుతున్నాయంటూ అసహనం వ్యక్తం చేశారు. ''ఆర్థిక వ్యవస్థ మందగమనంలో ఉంది. దాన్ని మనం తిరస్కరించలేం. దీన్ని మార్చేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టవచ్చు. గతేడాదితో పోలిస్తే వృద్ధి మరింత క్షీణించవచ్చు'' అని ఆయన అన్నారు. ఖాళీ పోస్టులు మాత్రమే భర్తీ చేస్తున్నారని, కొత్తగా ఉద్యోగ సృష్టి జరగడం లేదని పేర్కొన్నారు. ''ఆహారం, విద్య, ఆరోగ్య సంరక్షణ ద్రవ్యోల్బణం రెండంకెల్లో ఉంది. 2 3 ఏళ్ల నుంచి ద్రవ్యోల్బణం పెరుగుతూనే ఉంది. ఆదాయం అసమానతలు ఎక్కువగా ఉన్నాయి. ధనికులు, పేదల మధ్య అంతరం పెరుగుతోంది. దీన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ఏ చర్యలూ చేపట్టలేదు'' అని చిదంబరం విమర్శించారు. దేశ వాస్తవ ఆర్థిక స్థితిని తెలియజేసే ఉద్దేశంతోనే ఈ నివేదికను రూపొందించినట్లు చిదంబరం చెప్పారు.

# లేడీ డాన్ విజయలక్ష్మి అరెస్టు

**ప్రభుత్వ భూమిలోనే అక్రమ విల్లాలు**

**మల్లంపేటలో రూ.400 కోట్లకుపైగా అక్రమ లావాదేవీలు**



**హైదరాబాద్, మహా:** ప్రభుత్వ భూమిలో అక్రమ విల్లాలు నిర్మించిన లేడీ డాన్ గుర్రం విజయలక్ష్మిని పోలీసులు అరెస్ట్ చేశారు. మల్లంపేటలో రూ.400 కోట్లకు పైగా అక్రమ లావాదేవీలకు పాల్పడిన ఆమెను శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. 5 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. 2021 నుంచి మల్లంపేటలో ఎలాంటి అనుమతులు లేకుండానే సర్వేనెంబర్ 170/3, 170/4, 170/5 లో 'గ్రూప్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్' పేరిట 325 అక్రమ విల్లాలు నిర్మించింది. వీటి ఖరీదు రూ. 400 కోట్లకు పైగానే ఉండగా 2024లో బాధితులు విజయలక్ష్మిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో దర్యాప్తు ప్రారంభించిన దుండిగల్ పోలీసులు.. ఎఫ్ఐఆర్ 803/2024 ఆధారంగా సెక్షన్ 318(4), 318(2), 316(2), రెడ్ విత్ 2(5)బీఎన్ఎస్ యాక్ట్ ప్రకారం 2024 సెప్టెంబర్ 29న కేసు నమోదు చేశారు. ఇక విచారణలో విజయలక్ష్మి ఆర్థిక నేరాలకు పాల్పడ్డట్టు రుజువుకావడంతో 6 నెలల క్రితం లుక్ ఔట్ నోటీసులు జారీ చేసి పాస్‌పోర్ట్ సీజ్ చేశారు. దీంతో పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్న విజయలక్ష్మి విదేశాలకు పారిపోతుండగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో అర్ధరాత్రి ఒంటిగంటకు అరెస్ట్ చేశారు. అలాగే విజయలక్ష్మి నిర్మించిన 11 విల్లాలను అక్టోబర్‌లో హైడ్రా అధికారులు కూల్చివేశారు. అప్పటి నుంచి అజ్ఞాతంలో ఉంటున్న ఆమె.. ఎయిర్ పోర్టులో అడ్డంగా బుక్ అయింది. విచారణ నిమిత్తం గురువారం ఆమెను దుండిగల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం తెలియగానే మల్లంపేట విల్లాల బాధితులు దుండిగల్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఆమెకు వ్యతిరేకంగా సంతకాలు సేకరించారు. తమకు న్యాయం చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. విజయలక్ష్మి కారణంగా వందలకోట్ల రూపాయలను స్థానికులు నష్టపోయారు.

## మెకానికల్ ఇంజనీరింగ్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌కి పీహెచ్‌డి పట్టా..

**శంషాబాద్ నివాసి అంగడి శేషప్పకి డాక్టరేట్..**

**హైదరాబాద్, జనవరి 30,మహా:** మెకానికల్ ఇంజనీరింగ్ లో "ఇన్వెస్ట్ గేషన్ అఫ్ మెకానికల్ క్యారెక్టరిస్టిక్స్ అఫ్ AL7075 మెటల్ మాట్రిక్స్ కంపోజిట్స్ యుసింగ్ AL2O3 అండ్ ఎఐసి నానో ఫిల్లర్ మెటీరిల్స్" అను అంశంలో చేసిన పరిశోధనకు గాను రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలానికి చెందిన అంగడి దొరస్వామి ,ముత్యాలమ్మ ల కుమారుడు శేషప్పకి జెఎన్ టీయూ యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసింది. జెన్ టీయూహెచ్ మెకానికల్ ఇంజనీరింగ్ ఆచార్యుడు డాక్టర్ బి. ఆంజనేయ ప్రసాద్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనలను గుర్తించి టీయూహెచ్ శేషప్పకి ఈ డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసింది.సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన శేషప్ప డాక్టరేట్ పట్టా పొందడంపై కుటుంబ సభ్యులు, పట్టనవాసులు, స్నేహితులు, సహా అధ్యాపకులు అభినందనలు తెలిపారు. శేషప్ప ప్రస్తుతం హైదరాబాద్ లోని కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు.



శుక్రవారం,
హైదరాబాద్,
31-01-2025

WWW.MAHAADAILY.COM

తెలుగు

# మహా పత్రిక

ECONOMY



## ఆర్థికభద్రతపై యువత ఆందోళన



ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో వచ్చే సంవత్సరానికి గానూ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనున్నారు. ఈ బడ్జెట్‌పై అన్ని వర్గాల వారు భారీ అంచనాలను, ఆశలను పెట్టుకున్నారు. ముఖ్యంగా భారతదేశంలో 35 సంవత్సరాల లోపు వయస్సు గల యువత యూనియన్ బడ్జెట్ ప్రకటన కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 2021 వరల్డ్ పాప్యులేషన్ రివ్యూ ప్రకారం.. ఈ యువ వర్గం దేశ జనాభాలో 65శాతం ఉంది. ఈ వర్గం ప్రస్తుతం ఆర్థిక సంస్కరణలు, పన్ను విధానం, ఇతర సామాజిక-ఆర్థిక సవాళ్లపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తోంది. ఈ వర్గం వారికి అత్యంత ముఖ్యమైన కొన్ని కీలక అభ్యర్థనలను ప్రభుత్వానికి సమర్పిస్తోంది. అందులో పన్నుల తగ్గింపు, పన్ను వ్యవస్థను సరళీకరించడం, అవసరమైన వస్తువులు, సేవలపై పన్ను మినహాయింపులు, 80సి కింద పరిమితి పెంచడం, మహిళల హైజీ ఉత్పత్తులపై పన్ను మినహాయింపు, రియల్ ఎస్టేట్, స్టాక్ మార్కెట్ ఆదాయాలపై పన్నుల తగ్గింపు వంటి అంశాలు ఉన్నాయి. అంతేకాకుండా భారతదేశంలో ఉద్యోగాల స్థితి యువతలో అసంతృప్తిని కలిగిస్తోంది. ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా ఉద్యోగం సేకరించడంపై ఉత్పన్నమయ్యే అనుమానాలు తీవ్రం అవుతున్నాయి. 2024 అక్టోబర్‌లో భారత ప్రభుత్వ శ్రమ, ఉపాధి మంత్రిత్వ శాఖ అనుసరించిన స్థూల నిరుద్యోగ రేటులో పెరుగుదల లేకపోవడం యువతను తీవ్ర నిరుత్సాహానికి గురి చేస్తుంది. దీంతో యువత ఉద్యోగాల సృష్టి మాత్రమే కాకుండా, ఉద్యోగ నాణ్యత, వేతనాలను మెరుగుపరిచే చర్యలు అవసరమని అభిప్రాయపడుతున్నారు. 2024 డెలోయిట్ గ్లోబల్ సర్వే ప్రకారం.. ఆర్థిక భద్రత పై యువత తీవ్ర గందరగోళంలో ఉన్నారు. ఎక్కువ మంది యువత తమ జీవనశైలిని తగ్గించుకుని జీవిస్తున్నారు. జీవన వ్యయాలు పెరిగిపోతున్నందున వారిపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఆరోగ్యం, విద్యలో భారీ పెట్టుబడులు పెట్టాలని యువత కోరుకుంటున్నారు. ప్రభుత్వ ఖర్చులను పెంచినప్పటికీ, ఆరోగ్య, విద్య కోసం అందుబాటులో ఉన్న నిధులు అవసరాలకు తగినవి కావని అభిప్రాయాలు వ్యక్తం చేసస్తున్నారు. ఇందుకోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలంటున్నారు. ఇది ప్రజల ఆశయాలకు, అవసరాలకు అనుగుణంగా సరిపడే పథకాలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచనలు చేస్తున్నారు.



# నిర్మలమ్మ పద్దుపై.. సకల వర్గాల ఆశలు

## నేడు ఆర్థిక సర్వే.. రేపు బడ్జెట్

వ్యవసాయ, గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేసే అవకాశం

వరాలు కోరుకుంటున్న రియల్ రంగం

ఆదాయపుపన్ను స్లాబ్ లలో మార్పులపై వేతన జీవుల ఆశలు

ఆర్థికభద్రతపై యువతలో ఆందోళన

నిర్మలమ్మ పద్దుపై భారతీయ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వేతన జీవులంతా పన్ను మినహాయింపులు కోరుకుంటున్నారు. పదిలోల దాకా ఐటీ ఉండొద్దని ఆశిస్తున్నారు. నిర్మాణరంగం వరాలపై ఆశలు పెట్టుకుంది. ఈ దేశంలో అత్యధికంగా ఉన్న యువత ఆర్థికభద్రతపై ఆందోళనపై ఉన్నారు. బడ్జెట్ మీద ఎనిమిది ముఖ్యమైన అంచనాలు ఉన్నాయి. పన్ను సంస్కరణలు, జీఎస్టీ ఫ్రేమ్ వర్క్, మధ్య తరగతి ప్రజల గృహనిర్మాణం , పెట్టుబడుల మీద పన్నుల తొలగింపు, మహిళా పన్ను చెల్లింపుదారులకు ప్రోత్సాహకాలు వంటివి ఇందులో ఉన్నాయి. కేంద్ర వార్షిక బడ్జెట్‌పై గృహ నిర్మాణ రంగం, పట్టణ రంగానికి చెందిన వారు గంపెడాశలు పెట్టుకున్నారు. ఈ సారి బడ్జెట్‌లో కీలకమైన రియల్ ఎస్టేట్ రంగానికి పెద్ద ఎత్తున వరాలను ఆశిస్తున్నారు. ఈ రంగం పుంజుకుంటే లక్షలాది మందికి ఉపాధి లభించడం సహా వ్యవస్థలోకి భారీగా డబ్బు వచ్చి చేరుతుంది. హౌసింగ్ రంగానికి పన్ను మినహాయింపుతో పాటు, రియల్ ఎస్టేట్‌ను పరిశ్రమగా గుర్తించాలని డిమాండ్లు నెలకొన్న వేళ ఈ ఏడాది పద్దుపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది.

- మహా, నేషనల్ డెస్క్

## రియల్ ఎస్టేట్ రంగం ఆశలు

రియల్ ఎస్టేట్ రంగానికి 'ప్రముఖ పరిశ్రమ' హోదా ఇవ్వాలని, అలాగే హోం లోన్‌పై పన్ను మినహాయింపు పరిమితిని రూ. 2 లక్షల నుండి రూ. 5 లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. దేశవ్యాప్తంగా గృహ కొనుగోలుదారులపై పెరుగుతున్న భారం దృష్ట్యా, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను మరింత మంది ప్రజలకు అందించేందుకు 'తక్కువ ధరకు ఇళ్లు' పరిమితిని పెంచాలని కూడా సూచిస్తున్నారు. పెద్ద పెద్ద నగరాల్లో జీఎస్టీ వల్ల వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థిరాస్తి రంగానికి చెందినవారు అంటున్నారు. ఎవరైనా రూ.50 లక్షలకు ఒక ఫ్లాట్ కొనుగోలు చేస్తే దాదాపు రూ.9 లక్షల వరకు జీఎస్టీ కట్టాల్సి వస్తుందని చెబుతున్నారు. అందుకే జీఎస్టీని మినహాయిస్తే వారికి పెద్ద ఉపశమనం లభిస్తుందని పేర్కొంటున్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు నిర్మించేందుకు బిల్డర్లు, వాటాదారులకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని అంటున్నారు.

## రియల్ ఎస్టేట్ రంగానికి అవసరమైన మార్పులు

- హోం లోన్ పన్ను మినహాయింపు: ప్రస్తుత రూ. 2 లక్షల పరిమితిని రూ. 5 లక్షలకు పెంచాలి.
- స్టాంప్ డ్యూటీ తగ్గింపు: గృహ కొనుగోలుదారులపై భారం తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి.
- తక్కువ ధర గృహాల పరిమితి పెంపు: దేశీయ రియల్ ఎస్టేట్ వ్యాపార వృద్ధిని ప్రోత్సహించేందుకు తక్కువ ధర గృహాల పరిమితిని పెంచాలి.

**ఇండస్ట్రీ స్టేటస్:** రియల్ ఎస్టేట్ రంగానికి పరిశ్రమ హోదా ఇస్తే దీని వృద్ధికి మరింత సహాయపడుతుంది. మొత్తానికి, రియల్ ఎస్టేట్ రంగం బడ్జెట్ 2025 నుంచి పలు కీలక విధాన మార్పులను ఆశిస్తోంది. గృహ కొనుగోలుదారులకు ఊరట కలిగించేందుకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో వేచిచూడాలి.

## ఆదాయపు పన్ను శ్లాబ్‌లలో...

ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని ప్రభుత్వం మరింత పెంచుతుందనే ఆశాభావంతో వేతన జీవులు/ఉద్యోగ వర్గాలు ఉన్నాయి. అల్ప ఆదాయ వర్గాల వారికి పన్ను మినహాయింపు పరిమితి సాధ్యమైనంత ఎక్కువగా ఉండాలని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అయితే ద్రవ్యోల్బణ పరిస్థితులకు అనుగుణంగా పన్ను చట్టాలను సరళీకరిస్తారని అంచనా వేస్తున్నారు. పన్ను విధానాన్ని మరింత సరళీకరించడంలో భాగంగా టాక్స్ శ్లాబుల్ని 6 నుంచి 3 శ్లాబులకు కుదించే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం గరిష్ఠ పన్ను రేటు 30 శాతంగా ఉండగా, దీనిని 25 శాతానికి తగ్గిస్తారని వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం సెక్షన్ 87A కింద రూ.7 లక్షల ఆదాయం వరకు టాక్స్ రిబేట్ వర్తిస్తుండగా, దీనిని రూ.10 లక్షలకు పెంచే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఇదే జరిగితే మధ్యతరగతి వర్గానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుంది.

## సవాళ్ళను అధిగమించి..

దేశపు తొలి బ్లాక్ బడ్జెట్‌ను మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హయాంలో 1973 సంవత్సరం ఫిబ్రవరిలో ప్రవేశపెట్టారు. అప్పట్లో కేంద్ర ఆర్థిక మంత్రిగా యశ్వంత్రావు చవాన్ ఉన్నారు. ఈ బడ్జెట్‌కే 'బ్లాక్ బడ్జెట్' అనే పేరు వచ్చింది. ఎందుకంటే ఆ బడ్జెట్‌లో ద్రవ్యలోటు ఏకంగా రూ.550 కోట్లు. ఆందోళనకర స్థాయిలో ద్రవ్యలోటును చూపించడం వల్ల దీనికి బ్లాక్ బడ్జెట్ అనే పేరొచ్చింది. 1971లో భారత్-పాక్ యుద్ధం, బంగ్లాదేశ్ ఏర్పాటు తర్వాత భారత ఆర్థిక వ్యవస్థ డీలా పడింది. దేశంలోని జనరల్ బీమా కంపెనీలు, బొగ్గు గనులను ప్రభుత్వపరం చేసే ప్రతిపాదన ఈ బడ్జెట్‌లో కీలకమైంది. ద్రవ్యోల్బణానికి ఎదురీది నిధుల లోటును పూడ్చుకోవడానికి ఇలాంటి ప్రతిపాదనలు చేశారు. దేశానికి ఆర్థిక అత్యవసరాలు ఏర్పడ్డాయనే అంశాన్ని ప్రతిబింబించేందుకే బ్లాక్ బడ్జెట్ అనే పదాన్ని వినియోగించారు. 1992 నాటికి భారతదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఆ సమయంలో కేంద్ర ఆర్థిక మంత్రిగా ఉన్న డాక్టర్ మన్మోహన్‌సింగ్ దేశ భవిష్యత్తును మార్చే ఒక సంచలనాత్మక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

### 1. మొదటి బడ్జెట్

స్వతంత్ర భారతదేశపు మొదటి వార్షిక బడ్జెట్‌ను 1948 ఫిబ్రవరి 28న ఆర్‌కే షణ్ముఖం చెట్టి ప్రవేశపెట్టారు. స్వాతంత్ర్యానంతరం దేశ ఆర్థిక పరిస్థితిని అంచనా వేయడానికి 1947 నవంబర్ 26న మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇది జరిగిన మూడు నెలల తర్వాత పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

### 2. బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రధానులు

భారతదేశ చరిత్రలో కేవలం ముగ్గురు ప్రధానులు మాత్రమే కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 1958లో జవహర్‌లాల్ నెహ్రూ, 1970లో ఇందిరా గాంధీ, 1987లో రాజీవ్ గాంధీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. క్లిష్ట సమయాల్లో భారతదేశ ఆర్థిక విధానాలను రూపొందించడంలో ప్రధానులు పోషించిన ముఖ్యమైన పాత్రను ఈ అంశం ప్రతిబింబిస్తోంది.

### 3. పెద్ద, చిన్న బడ్జెట్ ప్రసంగాలు

అతిపెద్ద కేంద్ర బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు ప్రస్తుత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేరిట ఉంది. ఆమె 2020 సంవత్సరంలో 2 గంటల 42 నిమిషాల పాటు కేంద్ర బడ్జెట్ ప్రసంగం చేశారు. ఇక 1977లో నాటి కేంద్ర ఆర్థికమంత్రి హిరూభాయ్ పటేల్ 800 పదాలతో అతి చిన్న బడ్జెట్ ప్రసంగం చేశారు.

### 4. పేపర్‌లెస్ బడ్జెట్

మన దేశ చరిత్రలో తొలిసారిగా 2021లో పేపర్ లెస్ మోడ్‌లో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ప్రభుత్వ కార్యకలాపాలలో పేపర్ వినియోగాన్ని తగ్గించడమే దీని లక్ష్యం.

### 5. బడ్జెట్ సమయం మార్పు.. యశ్వంత్ మార్క్

బ్రిటీష్ పార్లమెంటు షెడ్యూల్ ప్రకారం మనదేశ బడ్జెట్‌ను సాయంత్రం 5 గంటలకు ప్రవేశపెట్టేవారు. అయితే 1999లో ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా ఉదయం 11 గంటలకు బడ్జెట్‌ను సమర్పించారు. నాటి నుంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టే సమయపు సంప్రదాయం మారింది.

### 6. బడ్జెట్ సమర్పణ తేదీలో మార్పు

కేంద్ర బడ్జెట్‌ను 2016 సంవత్సరం వరకు ఫిబ్రవరి 28న ప్రవేశపెట్టే వారు. అయితే 2017లో ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టారు. కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న ప్రారంభమయ్యేలోగా ప్రభుత్వ వ్యయానికి సంబంధించిన అన్ని పార్లమెంటరీ ఆమోదాల ప్రక్రియను పూర్తి చేసేందుకే ఈ మార్పు చేశారు.

### 7. రైల్వే బడ్జెట్ విలీనం

2017లో తొలిసారిగా రైల్వే బడ్జెట్‌ను కేంద్ర బడ్జెట్‌లో విలీనం చేశారు. ఆర్థిక నిర్వహణను క్రమబద్ధీకరించడం, రైల్వే నిధులలో పారదర్శకతను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

### 8.ఇందిర బ్లాక్ బడ్జెట్

బడ్జెట్‌లో ద్రవ్యలోటు లేదా బయటికి కనిపించని వ్యయాలు అతిగా ఉంటే దాన్ని బ్లాక్ బడ్జెట్ అంటారు. 1973లో ఇందిరా గాంధీ హయాంలో తొలిసారి బ్లాక్ బడ్జెట్‌ను సమర్పించారు. ఆ బడ్జెట్ అనేక మందిని దిగ్భ్రాంతికి గురిచేసింది.

### 9. అత్యధిక బడ్జెట్లు సమర్పించిన మొరార్జీదేశాయ్

మొరార్జీ దేశాయ్ ఆర్థిక మంత్రి హోదాలో 1962 నుంచి 1969 మధ్య కాలంలో పదిసార్లు కేంద్ర బడ్జెట్‌లను ప్రవేశపెట్టారు. నేటికీ ఆయన రికార్డును ఎవరూ చెరిపి వేయలేకపోయారు. పి. చిదంబరం తొమ్మిదిసార్లు, ప్రణబ్ ముఖర్జీ, నిర్మలా సీతారామన్ చెరో ఎనిమిదిసార్లు కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

### 10. కొత్త బడ్జెట్.. భారీ ఆశలు

త్వరలో ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్ ఆర్థిక వృద్ధి, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తుందని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయం, అవస్థాపనా రంగాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ బడ్జెట్‌కు రూపకల్పన చేశారు. మన దేశానికి 2030 నాటికి 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్యంతో మోదీ సర్కార్ ఉంది.

# మోసానికి మారుపేరు చంద్రబాబు..!

## కూటమి పాలనపై పోరాటాలకు సిద్ధం కావాలి

రాష్ట్రంలో అభివృద్ధి లేదు.. కక్ష సాధింపుకే ప్రాధాన్యం...

ఇచ్చిన హామీల అమలు చేయలేక డబ్బులు లేవని నాటకాలు ఆడుతున్నారు

ఏడు నెలల్లోనే రూ.1.19 లక్షల కోట్లు అప్పు తెచ్చి ఏ సంక్షేమానికి ఇచ్చారో చెప్పాలి....

జగన్ పాలన విధ్వంసమా ? అమరావతిలో రియల్ ఎస్టేట్ చేయడం విధ్వంసమా ?

వైసిపి హయంలో సంక్షేమ, అభివృద్ధి చూసి ప్రశంసలు కురిపించారు

భవిష్యత్తు మనదే.. కష్టపడండి.. సముచిత స్థానం కల్పిస్తాం :

కడపలో వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**కడప :** మోసానికి మారుపేరు చంద్రబాబు అని, సూపర్ సిక్స్ అంటూ హామీలు ఇచ్చిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు పెద్ద గుండు సున్నా పెట్టారని వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కడపలో నిర్వహించిన వైసీపీ జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అన్నారు...ఇప్పుడు సాధ్యం కాదు అంటున్నారని విమర్శించారు. ఇంతకు ముందు అంతర్జాతీయ ఆర్థికవేత్తలతో మాట్లాడి హామీ ఇచ్చానన్నారని, ఇప్పుడేమో సూపర్ సిక్స్ గురించి మాట్లడడం లేదన్నారు. హామీ ఇచ్చే రోజు మీకు తెలియదా? అని ప్రశ్నించారు. వైఎస్ జగన్ చేసేది చెప్తారు.. చెప్పింది చేస్తారు.. చంద్రబాబు రాజకీయాల్లో కొనసాగేందుకు అనర్హులంటా మండిపడ్డారు. ప్రజల మనోభావాలపై రాళ్ళు వేశారని, ఏడు నెలల్లోనే రూ.1.19 లక్షల కోట్లు అప్పు తెచ్చి ఆ సొమ్ము ఏ సంక్షేమానికి ఇచ్చారు చెప్పాలన్నారు. దుర్మార్గంగా రాష్ట్ర ప్రజల్ని మోసం చేశారని దుయ్యబట్టారు. వైఎస్ జగన్ కోవిడ్ 19 సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి హామీ ఇచ్చిన తేదీ ప్రకారం సంక్షేమాన్ని అందించారన్నారు. ఆ సంక్షేమం గురించి తెలుసుకునేందుకు ఇతర రాష్ట్రాల నేతలు, అధికారులు ఏపీకి వచ్చారని, ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రశంసలు కురిపించారన్నారు. కానీ చంద్రబాబు అలా కాదని, సంక్షేమ పథకాలు అందించే అవకాశం ఉన్నా డబ్బులు లేవని దాట వస్తున్నారన్నారు. అంటే చంద్రబాబుకు ప్రజలకు మంచి చేసే ఉద్దేశ్యం లేదని స్పష్టమౌతుందన్నారు. అధికారంలోకి వచ్చి ఆరోగ్య శ్రీతో పాటు, రాష్ట్రంలోని వైద్య విద్యను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



మాట్లాడితే జగన్ విధ్వంసం చేశారని అంటున్నారని, పేదలను ఆదుకోవడం విధ్వంసమా.. అమరావతిలో రియల్ ఎస్టేట్ చేయడం విధ్వంసమా..? అని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ లేదని గుండు సున్నా చేశారని, ఆ రోజు ఈ రాష్ట్రం శ్రీలంక అయిపోతుంది అన్నారని, పవన్ కళ్యాణ్, పురంధేశ్వరి కూడా ఆనాడు చంద్రబాబుకి వంత పాడారని, ఇలాంటి తప్పుడు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి చంద్రబాబు ప్రజల్ని మోసం చేస్తున్నారు' అని దుయ్యబట్టారు. సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి కడప మేయర్ సురేష్ బాబు రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి డిప్యూటీ సీఎం అంజాద్ భాష ఎమ్మెల్సీలు రామ సుబ్బారెడ్డి, గోవిందరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, గడికోట శ్రీకాంత్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# పామాయిల్ ప్లాంటేషన్ ద్వారా అధిక ఆదాయం

## ఐటీడీఏ పీవో సి యశ్వంత్ కుమార్ రెడ్డి

**మహా, పార్వతీపురం మన్యం జిల్లా:** పామాయిల్ ప్లాంటేషన్ ద్వారా గిరిజన రైతులకు అధిక ఆదాయం చేకూరుతుందని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన చిన్నబగ్గ గ్రామంలో పామాయిల్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. పామాయిల్ ప్లాంటేషన్ ను గిరిజన రైతులకు 100 శాతం సబ్సిడీతో ఇస్తున్నట్లు పీవో తెలిపారు. చిన్నబగ్గకు చెందిన గిరిజన రైతుకు ఎకరాకి 50 మొక్కలు చొప్పున రెండు ఎకరాల్లో 100 మొక్కలను గురువారం నాటారు. దీనివల్ల ఎక్కువ ఆదాయం గిరిజన రైతులకు లభిస్తుందని పీవో అన్నారు. అనంతరం చిన్నబగ్గలోని మినీ అంగన్వాడి కేంద్రాన్ని పీవో పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో అంగన్వాడీలోని చిన్నారులకు అర్థమయ్యేలా చదువు చెప్పాలని అంగన్వాడి వర్కర్ కు సూచించారు. చిన్నారులకు ఆటపాటలతో విద్య నేర్పించాలని అన్నారు. అనంతరం మర్రిపాడు పీహెచ్ సీని పరిశీలించారు. ఈ సందర్భంగా పీహెచ్ సిలో మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రి నిర్వహణ బాగుందని అన్నారు. అదే విధంగా పూతికవలస ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని, ఉత్తీర్ణత శాతాన్ని



పెంచాలని సిబ్బందికి సూచించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని అన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు. పాఠశాలల్లో ఉన్న అదనపు తరగతుల భవన సమస్యను, త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం పూతికవలస సబ్ సెంటర్ ను పరిశీలించారు. సబ్ సెంటర్లో రోగులకు ప్రథమ చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతకుముందు సీతంపేటలోని పాత పనుకువలస వద్ద MSME పార్కు ఏర్పాటుకు కేటాయించబడిన స్థలాన్ని పరిశీలించారు. అక్కడ MSME పార్క్ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ వో వెంకట గణేష్, హెచ్ వో జయశ్రీ, శాంతి ఆయిల్ ఫామ్ కంపెనీ మేనేజర్ శ్రీనివాసరావు, తహశీల్దార్ అప్పలరాజు, ఆర్ఐ, ఏపీఐఐసీ డిప్యూటీ తహసీల్దార్, మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అకతీతంగా కలిసి అభివృద్ధి చేద్దాం

## కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి




**కడప :** కమలాపురం నియోజకవర్గంలో పార్టీలకతీతంగా కలిసి పనిచేసే గ్రామాల అభివృద్ధికి కృషి చేద్దామని కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి పిలుపునిచ్చారు. వీరపునాయుని పల్లెలో సాధారణ మండల సర్వసభ్య సమావేశంలో అయన పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు తమకు ఒక్కటే చెప్పారని, ఎవరిపైన కక్ష సాధింపులు వుండవని చెప్పారన్నారు. అందరికి బిల్లులు చెల్లిస్తామని చెప్పారని, మీకు కూడా బిల్లులు ఇప్పిస్తామని భరోసా ఇచ్చారన్నారు. వైసీపీ సర్పంచులు మేము పనులు చేశాము మాకు బిల్లులు ఇప్పించండని అడుగుతున్నారని, మా ప్రభుత్వంలో పేరుకే మేము సర్పంచులు, ఎంపీటీసీలమని, మాకు ఒక్క రూపాయి బిల్లులు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. మాకు వచ్చిన నిధులు కూడా మాకు లేకుండా పోయాయని, అంతేకాక ఒక్క పని కూడా మాకు కాలేదంటున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం శిలాఫలకాలకు ప్రారంభోత్సవం చేశామని చెప్పుకున్నారు తప్ప ప్రజలకు మేలు చేసింది ఏమి లేదన్నారు. ఆనాడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జీఎన్ఎస్ఎస్ కు రూపాకల్పన చేసినారని, తరువాతే మిగతా వచ్చిన సి ఎంలు ఆ ప్రాజెక్టు పనులు చేశారన్నారు. ఇప్పటికైన కలిసిమెలిసి పనిచేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేద్ధామని చేద్ధామన్నారు.

# అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి

## ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి



**పార్వతీపురం మన్యం జిల్లా:** ఐటీడీఏ ద్వారా ఇచ్చే జీవనోపాధి పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఐటీడీఏ పీవో సి. యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం జీవనోపాధి పథకాలకు సంబంధించి సంబంధిత అధికారులతో పీవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ సీసీడీపీ మరియు ఎస్సి ఏ టు టిఎస్ఎస్ పథకాల కింద మంజూరైన జీవనోపాధి పథకాలకు పూర్తిగా అర్హులైన లబ్ధిదారులు మాత్రమే ఎంపిక చేయాలని, గతంలో ఎటువంటి జీవనోపాధి పథకాలు పొందకుండా ఉండాలని అన్నారు. అదే విధంగా సోమవారం గ్రీవెన్స్ కి వచ్చే లబ్ధిదారులకు చూసుకోవాలని అన్నారు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చిన్నబాబు, వెలుగు ఏపీడి సన్యాసిరావు, డిపిఎం రమణ, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాపూజీ బాట విశ్వశాంతికి స్ఫూర్తి

## విజిలెన్స్ ఎస్పీ బర్ల ప్రసాదరావు.. జాతీయ జెండా 105 అడుగుల ఎత్తులో ఆవిష్కరణ

శాస్త్రోక్తంగా విశ్వశాంతి హోమం ఘనంగా గాంధీ మందిరం 4వ వార్షికోత్సవ వేడుకలు

**శ్రీకాకుళం, జనవరి 30:** ప్రపంచానికి సత్యం, అహింస మార్గాలను అందించి పోరాట స్ఫూర్తికి ప్రతిరూపంగా నిలిచిన మహాత్మాగాంధీ చూపిన బాట విశ్వశాంతికి స్ఫూర్తిని అందిస్తుందని విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ బర్ల ప్రసాదరావు పేర్కొన్నారు. గాంధేయ మార్గం మానవజాతికి ఎప్పుడూ శాంతిని ప్రబోధిస్తూ సంకల్ప శక్తిని అందిస్తుందన్నారు. నగరంలోని శాంతినగర్ కాలనీలో ఉన్న గాంధీ మందిర భారత స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్తల స్మృతివనం 4వ వార్షికోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్తలను ఒకేచోట కొలువుదీర్చి భావితరాలకు మహనీయుల త్యాగాలను తెలియజేసే ప్రయత్నం ఎంతో గొప్పదన్నారు. బాపూజీ బాటలో మానవజాతి శాంతి కాముకులుగా తీర్చిదిద్దేందుకు భావితరాలు దేశంపట్ల భక్తిని పెంచుకునేందుకు స్మృతివనం ఎంతో స్ఫూర్తిని అందిస్తుందని తెలిపారు. వృత్తిపరంగా ఎన్నో ప్రాంతాలు తిరిగినప్పటికీ శ్రీకాకుళం జిల్లా నేల స్వాతంత్ర్య స్ఫూర్తిని అందిస్తూ మహనీయుల త్యాగాలను సజీవంగా ఉంచిన నిర్వాహక బృందం ప్రయత్నం, దాతల సహకారం అభినందనీయమన్నారు. తొలుత గాంధీ మందిరం ఆవరణలో 105 అడుగుల ఎత్తులో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**శాస్త్రోక్తంగా విశ్వశాంతి హోమం**

విశ్వశాంతి కోరుతూ జిల్లాకు చెందిన పోలీసు, సీఆర్పీఎఫ్, ఆర్మీలో పనిచేసి అమరవీరులైన వారి అమరవీరుల స్థూపం గాంధీ మందిరంలో నెలకొల్పిన క్రమంలో అక్కడ శాస్త్రోక్తంగా విశ్వశాంతి హోమాన్ని నిర్వాహక బృందం ఆధ్వర్యంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్, సరోజ



దంపతులు నిర్వహించారు. విజిలెన్స్ ఎస్పీ బర్ల ప్రసాదరావుతోపాటు గాంధీమందిర ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు హోమం పూర్ణాహుతిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవధాన పండితులు పైడి హరనాథరావు, నిష్టల నర్సింహమూర్తి, స్వాతంత్ర్య సమరయోధుల కీర్తిని ఆలపించారు. అనంతరం గాంధీ మందిర కమిటీ బృందం విజిలెన్స్ ఎస్పీ ప్రసాదరావును, విశ్వశాంతి హోమకర్తలు కొంక్యాన వేణుగోపాల్ దంపతులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావును ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక ప్రతినిధులు సురంగి మోహనరావు, ఎం.ప్రసాదరావు, జామి భీమశంకర్, బలివాడ మల్లేశ్వరరావు, నిక్కు అప్పన్న, వాకర్స్ గవర్నర్ కొంక్యాన మురళీధర్, బరాటం లక్ష్మణరావు, డాక్టర్ చింతాడ కృష్ణమోహన్, పొన్నాడ రవికుమార్, బాడాన దేవభూషణ్, నటుకుల మోహన్, కొమ్ము రమణమూర్తి, నక్క శంకరరావు, గుత్తు చిన్నారావు, పెంకి చైతన్యకుమార్, మహిబుల్లాఖాన్, మెట్ట అనంతంభట్లు, పందిరి అప్పారావు, బుడుమూరు సూర్యారావు, మాజీ సైనికుల సంక్షేమాధి కారి ఈశ్వరరావు, తమ్మినేని ఉషారాణి, బెందాళం వరలక్ష్మి, పద్మావతి, పాండ్రంకి మురళీకృష్ణ, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఎల్.సి ఎన్నికల షెడ్యూల్ విడుదల

## నేటి నుండి ఎన్నికల కోడ్ అమలు



**పార్వతీపురం, జనవరి, 29 :** ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిందని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. ఫిబ్రవరి,3 వతేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, ఫిబ్రవరి, 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. నామినేషన్ల పరిశీలన 11వ తేదీన జరుగుతుందని, 13వ తేదీలోగా నామినేషన్ల ఉపసంహరణ చేసుకోవచ్చన్నారు. ఫిబ్రవరి, 27వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఓట్ల లెక్కింపు కార్యక్రమం మార్చి, 3వ తేదీన జరుగుతుందని, ఎన్నికల ప్రక్రియ మార్చి , 8వ తేదీన ముగుస్తుందన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. నామినేషన్ల చివరి తేదీ వరకు ఓటర్లుగా నమోదు అయ్యేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని, www.nvsp.in వెబ్సైటు ద్వారా నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని, 1952 ఓటర్ హెల్ప్లైన్ సేవలు వినియోగించుకోవచ్చన్నారు.

### ప్రజల భాగస్వామ్యముతోనేకు

# వ్యాధి నిర్మూలన సాధ్యం

## డీఎంహెచ్వో డా బాలమురళీకృష్ణ




**మహా, శ్రీకాకుళం జిల్లా:** ప్రజల భాగస్వామ్యముతోనే కు వ్యాధి నిర్మూలన సాధ్యం అని డిఎంహెచ్వో డా బాలమురళీకృష్ణ అన్నారు. మహాత్మా గాంధీ జయంతి వర్ధంతి సందర్భంగా జనవరి 30 గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో "కుష్టు వ్యతిరేక దినం" ర్యాలీని డిఎంహెచ్వో డా బాలమురళీకృష్ణ జండా ప్రారంభించారు. ఫిబ్రవరి 13వ తేదీ వరకు 15 రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా వైద్య సిబ్బంది జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యముతోనే కు వ్యాధి నిర్మూలన సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నిర్మూలన ప్రతిజ్ఞ ను చేశారు. డి ఎల్ ఓ డా శ్రీకాంత్ డిపిఎంఓ వాన సురేష్ కుమార్, డిఎన్ఎమ్ఓ డా.ప్రవీణ్ డెమో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో హజ్ హౌస్ విధ్వంసానికి పాల్పడింది

## రాష్ట్ర మైనారిటీ సంబంధాల సలహాదారులు మొహమ్మద్ షరీఫ్ అహ్మద్ విమర్శ

**కడప :** ముస్లిం మైనార్టీలు ఎంతో పవిత్రంగా భావించే హజ్ హౌస్ ను వైసిపి పాలనలో విధ్వంసానికి పాల్పడిందని రాష్ట్ర మైనారిటీ సంబంధాల సలహాదారులు మొహమ్మద్ షరీఫ్ అహ్మద్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డిలు విమర్శించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయన స్థానిక ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి తో కలిసి హజ్ హౌస్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ముస్లింల పక్షపాతిమని చెప్పుకుంటూ పవిత్రమైన హజ్ హౌస్ పూర్తి చేయకపోవడం వైసిపి అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం మైనార్టీలు ఇబ్బందులు పడకూడదన్న సదుద్దేశంతో గత తెలుగుదేశం ప్రభుత్వం కడపలో హజ్ హౌస్ ను ఏర్పాటు చేసిందన్నారు. దాదాపుగా టిడిపి ప్రభుత్వం హయంలోనే హజ్ హౌస్ పూర్తి అయిందని, తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం మిగిలిన పనులను పూర్తి చేయడంలో పూర్తి అలసత్వం వహించిందని మండిపడ్డారు. తాము ముస్లింల పక్షపాతిమని చెప్పుకునే వైసిపి మిగిలిన పనులను ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం వైఎస్ జగన్, అప్పటి డిప్యూటీ సీఎం అంజాద్ భాష సొంత జిల్లా, సిఎం మేనమామ అప్పటి ఎమ్మెల్యే రవీంద్రనాధరెడ్డి సొంత నియోజకవర్గంలోని హజ్ హౌస్ ను ఎందుకు వాడుకోలోకి తీసుకు రాలేకపోయారో సమాధానం చెప్పాలన్నారు. కరోనా టైంలో కోవిడ్ సెంటర్ కు వాడుకున్న తర్వాత ఎందుకు పూర్తి చేయలేదన్నారు. తక్షణం అవసరమైన నిధులు తీసుకువచ్చి సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసేలా చూస్తామని చెప్పారు.



# ఫిబ్రవరి 27న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక

## జనవరి 29 నుంచే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు.. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం జిల్లా, జనవరి 30 :** ఉత్తరాంధ్ర పరిధిలోని విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలకు సంబంధించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 27వ తేదీ ఉదయం 08.00 నుంచి సాయంత్రం 04.00 గంటల వరకు జరగనుందని, దీనికి సంబంధించిన అన్ని రకాల ప్రక్రియలను జిల్లా అధికార యంత్రాంగం మొదలు పెట్టిందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం వెలువరించిన షెడ్యూల్ ప్రకారం జనవరి 29వ తేదీ నుంచే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ 24 గంటల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పబ్లిక్ ప్రాంతాల్లో రాజకీయపరమైన పోస్టర్లు, ఫోటోలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

**ఫిబ్రవరి 03 నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలు**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం వెలువరించిన షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 03వ తేదీన నోటిఫికేషన్ జారీ అవుతుందని, ఆ రోజు నుంచి అన్ని ప్రభుత్వ పని దినాల్లో ఉదయం 11.00 నుంచి సాయంత్రం 03.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారని కలెక్టర్ అన్నారు. 10వ తేదీ సాయంత్రం 03.00 గంటలతో నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుందని, 11న పరిశీలన, 13న ఉపసంహరణ ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు. 27వ తేదీ ఉయం 08.00 నుంచి సాయంత్రం 04.00 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. మార్చి 03వ తేదీన కౌంటింగ్ ప్రారంభమవుతుందని, 08వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని కలెక్టర్ వివరించారు. జనరల్ అభ్యర్థులు రూ.10,000, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5,000 ధరావతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఫారం26 ద్వారా అఫడవిట్ సమర్పించాలన్నారు. సాధారణ ఎన్నికల మాదిరిగానే ఇప్పుడు కూడా అన్ని రకాల నిబంధనలు అభ్యర్థులకు వర్తిస్తాయని స్పష్టం చేశారు.

**ఓటర్లు 4829... పోలింగ్ కేంద్రాలు 31**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ తుది ఓటర్ల జాబితా ప్రకారం జిల్లా పరిధిలో 4829 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో పురుషులు 3275, కాగా మహిళా ఓటర్లు 1554 మంది ఉన్నారని పేర్కొన్నారు. అర్హత కలిగిన వారు నామినేషన్ ప్రక్రియ ముగియడానికి పది రోజుల ముందు వరకు అనగా జనవరి 31వ తేదీ సాయంత్రం 03.00 గంటల వరకు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు వీలుగా పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు సమకూరుస్తున్నామని కలెక్టర్ చెప్పారు.

**ప్రవర్తనా నియమావళి అమలు పర్యవేక్షణకు 30 బృందాలు :**

జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్ట అమలుకు చర్యలు తీసుకున్నామని, దానిలో భాగంగా ఎంపీడీవో, వీడియో గ్రాఫర్ తో కూడిన 30 ఎంసీసీ బృందాలను మండలానికి ఒకటి చొప్పున నియమించామని కలెక్టర్ చెప్పారు. అలాగే మండలానికి ఒకటి చొప్పున తహసిల్దార్, ఎస్ఐ, వీడియో గ్రాఫర్ తో 30 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు.

**ముఖ్యమైన తేదీలు :**

| | |
|---|---|
| నోటిఫికేషన్ల జారీ | 03 ఫిబ్రవరి, 2025 |
| నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ | 10 ఫిబ్రవరి |
| నామినేషన్ల పరిశీలన | 11 ఫిబ్రవరి |
| అభ్యర్థుల ఉపసంహరణకు చివరి తేదీ | 13 ఫిబ్రవరి |
| పోలింగ్ తేదీ | 27 ఫిబ్రవరి |
| పోలింగ్ వేళలు | ఉదయం 08:00 నుండి సాయంత్రం 04:00 వరకు |
| ఓట్ల లెక్కింపు | 03 మార్చి, 2025 |
| ఎన్నికలు ప్రక్రియ పూర్తి | 08 మార్చి, 2025 |



# కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన విజయోత్సవ సంబురాలు

## బేల మండలం డోప్టాలలో కార్యక్రమం

ముఖ్య అతిధిగా హాజరైన ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి

ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు, గ్రామస్తులు

ప్రజా పాలన పై ప్రజలకు అవగాహన కల్పించిన కెఎస్ఆర్.. నాలుగు సంక్షేమ పథకాలపై వివరణ



**ఆదిలాబాద్ మహా :** బేలా మండలం డోప్టాల గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ సంబరాల కార్యక్రమం లో ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి హాజరయ్యారు. గ్రామస్తులు, కాంగ్రెస్ శ్రేణులు గ్రామస్తులు టపాసులు కలుస్తూ,డప్పు చప్పుళ్లతో ,పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేసారు. అనంతరం ప్రజల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ డోప్టాల గ్రామం తనకు ప్రత్యేకమైందన్నారు. డోప్టాల నుండే తన రాజకీయ జీవితం మొదలైందని ఇక్కడి గ్రామస్తులకు రుణపడి ఉన్నానన్నారు. గ్రామంలో లబ్దిదారులందరికి ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పథకాలు అమలు అవుతాయన్నారు.మంత్రి సీతక్క తో మాట్లాడి గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. మీ అందరు అభిమానంతో గత అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల ఓట్లు వేసి తనను ఆశీర్వదించారన్నారు.అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఓట్ బ్యాంక్ పెంచారన్నారు. తాను గెలిచినా,ఓడినా ప్రజలకు నిత్యం సేవ చేస్తూనే ఉంటానన్నారు. గ్రామంలో సమస్యల పరిష్కారానికి తను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు .కష్టపడి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి కూడా ఒక్కరికి కూడా ఇండ్లు కట్టియ్యలేదు,డబుల్ బెడ్రూమ్ లివ్వలేదు, కొత్త రేషన్ కార్డులివ్వలేదన్నారు. ఏ ఒక్క సంక్షేమ పథకమూ అందించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఏడాదిలోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందన్నారు .రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ పార్టీ జెండాని ఎగరేయాలన్నారు. ప్రజలందరి ఆశీర్వాదం తనపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,నాగర్కర్ శంకర్,జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి,జైనథ్, బేల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విలాస్ పటేల్,బేల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫైజల్లా ఖాన్,బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంజయ్ గుండావార్,మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వామన్ వాంఖడే,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి,సింగిరెడ్డి రామ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ బండి సుదర్శన్,టాక్రే సాగర్, మడవి చంద్రకాంత్,గన్యామ్ ఘవండే,గంభీర్ టాక్రే,అశోక్ టాక్రే,దివాకర్,సుధామ్ రెడ్డి,ఈశ్వర్ దొటే,స్వప్నిల్ చౌహన్,ముక్కే దీపక్,నడికుంటి ప్రభాకర్,కరీమ్,అహ్మద్,గ్రామస్తులు కట్టేవార్ రాకేష్,రౌత్ గజానన్,అప్పన్వార్ దేవన్న, అప్పన్వార్ పోశెట్టి, కనకే మారుతీ,పూజే బడిరామ్,అక్కల్వార్ భగవాన్,గోవింద్ రావు వాసాడ్, నాయకులు గడ్డం జగదీష్ రెడ్డి,అడ్డి రూకేష్ రెడ్డి, పుంద్రు రవి కిరణ్ రెడ్డి, తిప్పిరెడ్డి సంతోష్ రెడ్డి,అడ్డి వెంకట్ రెడ్డి,అడ్డి శ్రీనివాస్ రెడ్డి,సామ లింగ రెడ్డి,కోడిచర్ల పొచ్చన్న,ఎం.ఏ షకీల్, దాసరి ఆశన్న,బూర్ల శంకరయ్య,ఎల్మ రామ్ రెడ్డి,డేరా కృష్ణ రెడ్డి,అల్చెట్టి నాగన్న,సుధాకర్ గౌడ్,సాహెబ్రావు ,రఫీక్,అశోక్ భారీ సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవయే మాధవ సేవ -కంది శ్రీనివాస రెడ్డి

సావాపూర్‌లో బాజీరావు బాబా సప్తాహంలో పాల్గొన్న కెఎస్ఆర్

ఆధ్యాత్మిక మార్గమే ఉత్తమమని వెల్లడి



**ఆదిలాబాద్ మహా :** మానవ సేవయే మాధవ సేవ అని ప్రజలకు సేవ చేస్తే సాక్షాత్తు పరమేశ్వరుడికి సేవ చేసినట్టేనని బోధించిన మహనీయుడు బాజీరావు బాబా అని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.జైనథ్ మండలం సావాపూర్ లో జరగుతున్న పూజ్య బాజీరావు బాబా భవ్యజ్ఞానేశ్వరి సప్తాహ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.బాజీరావు బాబా బోధనల వల్ల గ్రామాలలో ఆధ్యాత్మికత వెల్లివిరిస్తుందన్నారు. యువతలో కూడా మంచి పరివర్తన కనపడుతుందన్నారు. చెడు అలవాట్లకు దూరమై భక్తి భావనలో నడుస్తుండడం సంతోషించదగ్గ పరిణామమన్నారు.అనంతరం భజన బృందంతో కలసి కాసేపు భజన కార్యక్రమం లో పాల్గొన్నారు.

## బాధలో బాసటగా..

కంది శ్రీనివాస రెడ్డి పరామర్శలు.. ఓ కుటుంబానికి ఆర్థిక సాయం



**ఆదిలాబాద్ మహా :** ఇంటి పెద్దలను కుటుంబ సభ్యులను కోల్పోయి ,ఆప్తులు దూరమై పుట్టెడు దుఃఖంలో ఉన్నవారిని, అనారోగ్యంతో బాధపడుతున్నవారిని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. ఆదిలాబాద్ రూరల్ మండలం లింగుగూడ గ్రామ కాంగ్రెస్ నాయకులు మెస్రం చిత్రు తండ్రి మెస్రం శ్యామ్ రావు ఇటివల అనారోగ్యంతో చనిపోవడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందచేసారు. అనంతరం బేలా మండలం శంషాబాద్ గ్రామానికి చెందిన కోడె గోవింద్ ఇటీవల ఆత్మహత్య చేసుకోని చనిపోవడంతో అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట పలువురు ఆదిలాబాద్ రూరల్ , బేల మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మలుగులో కుష్టువ్యాది నివారణపై అవగాహణ ర్యాలీ



**ములుగు, మహా :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆశ, ఆరోగ్య కార్యకర్తలతో కలిసి కుష్టువ్యాది నివారణ అవగాహణ ర్యాలీ నిర్వహించారు. గురువారం మహాత్మాగాంధీ వర్ధంతి, కుష్టువ్యాది నిర్మూళనదినోత్సవం సందర్భంగా చేపట్టిన ర్యాలీని ములుగు జల్లా వైద్యాధికారి గోపాల్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టువ్యాది వంశపారంపర్యంగా వచ్చే వ్యాధి కాదని, మైకూ బ్యాక్టీరియా లెప్రే అనే క్రిమివల్ల సంభవిస్తుందన్నారు. దీనిని మల్టీ డ్రగ్ థెరపీ ద్వారా పూర్తిగా నయం చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో లెప్రొసీ నియంత్రణాధికారి చంద్రకాంత్, డెమో సంపత్, డి.పి.ఏమో. ఓ సాంబయ్య , సంజీవరావు, పర్యవేక్షకులు దేవేందర్, నిర్మలా మేరీ, దేవమ్మ, కమల పుష్పకుమారీ, మేరీ, రాయిని గూడెం ఆరోగ్య కేంద్రం సిబ్బంది, వెంకటాపురం సిబ్బంది పాల్గొన్నారు.

## మామూనూర్లో విజయవంతమైన కిసాన్ మేళ



**మహా:** పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న ఆధ్వర్యంలో గురువారం కృషి విజ్ఞాన కేంద్ర మామూనూర్లో కిసాన్ మేళ నిర్వహించడమైనది. ఈ కిసాన్ మేళ లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అధిక సాంద్రత పత్తి సాగు యజన్యంలో మెలకువలు అనే చిరు పుస్తకాన్ని ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో ప్రయోజనకరమైన అన్ని రకాల వ్యవసాయాన్ని రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం సేవలు ఉపయోగించుకోవాలి అని సూచించారు. మునగ పంటను పండించినట్లయితే అట్టి ఆకులను చాలా విలువలతో కూడుకున్న పోషకాలు ఉన్నాయని వాడిని ప్రతి ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు ఆహారంగా ఇచ్చినట్లయితే వాళ్లకి ఆరోగ్యంగా ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ మాట్లాడుతూ సమీకృత వ్యసాయం చేపట్టాలి మరియు వ్యవసాయంలో యాంత్రీకరణ ద్వారా పంటల ఉత్పత్తి ఖర్చు తగించవచ్చు అని తెలిపారు. డాక్టార్ రాజన్న మాట్లాడుతూ కృషివిజ్ఞాన కేంద్రం అందించిన సేవలు మరియు అధిక సాంద్రత ప్రతి సాగు 303 ఎకరాలలో 149 మంది రైతులతో ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పీవీ నరసింహారావు పశువైద్య యూనివర్సిటీ విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్,వరంగల్ జిల్లా పశు వైద్య పశు సంవర్ధక అధికారి డాక్టర్ బాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ అనురాధ , జిల్లా ఉద్యాన శాఖ అధికారి సంగీత లక్ష్మి , జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్ సారంగం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ అరుణ్ జ్యోతి, డాక్టర్ సౌమ్య, డాక్టర్ రాజు, డాక్టర్ శశాంక్, డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ శశాంక్, యంగ్ ప్రొఫెషనల్ హర్ష, సాయి చంద్ తోపాటు సుశ్రుత్ సుమారు 500 మంది రైతులు పాల్గొన్నారు.




## పారా అథ్లెటిక్స్ లో ములుగు వాసికి రెండు బంగారు పతకాలు

**ములుగు, మహా :** తెలంగాణ ఏడవ రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీల్లో ములుగు మండలం కాసిందేవిపేట వాసికి రెండు బంగారు పతకాలు లభించాయి. జనవరి 28 న హైద్రాబాద్(గచ్చిబౌలి)లో జరిగిన రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ లో యాటల సురేష్ జావలిన్ త్రో, డిస్కస్ త్రో లో పాల్గొని రెండు బంగారు పతకాలు గెలుచుకున్నాడు. అదేవిధంగా షాట్ పుట్ లో వెండి పతకం సాధించారు. ఫిబ్రవరి, 2025లో తమిళనాడు లోని చెన్నై లో జరగబోవు జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యానని, తనకు సహకరించిన స్పోర్ట్స్ అధికారులకు సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని పతకాలు సాధించి ములుగు జిల్లాకు పేరు తీసుకువస్తానని పేర్కొన్నారు. కాగా, సురేష్‌ను గ్రామస్తులతో పాటు అధికారులు, సహచర క్రీడాకారులు అభినందించారు.

## కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో గాంధీజీ వర్ధంతి వేడుకలు



**ఆదిలాబాద్ మహా :** గాంధీ చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాలని, ఆ మహాత్ముడిని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నగేష్, సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాసరెడ్డి ప్రజాసేవా భవన్, క్యాంపు ఆఫీస్‌లో గాంధీ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనమైన నివాళ్లర్పించారు. దేశ స్వాతంత్ర పోరాటంలో ఆయన కృషిని కొనియాడారు. అహింస మార్గంలో ఆనాడు స్వాతంత్రం సాధించి పెట్టిన మహానీయుడని కొనియాడారు. సత్యం, అహింసా సిద్ధాంతాల ద్వార ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించారన్నారు. గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం సాధనకు ప్రతిఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపల్లి నగేష్,ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్,కౌన్సిలర్ దర్శనాల లక్ష్మణ్,నాయకులు ఎం.ఏ షకీల్,బూర్ల శంకరయ్య,కొండూరి రవి,అల్చెట్టి నాగన్న,పత్తి ముజ్జు, షేక్ మన్సూర్,ఇజ్జగిరి సంజయ్ కుమార్,మంచాల మల్లయ్య,సార్ల సత్యనారాయణ,సాహెబ్రావు,మానే శంకర్,అతిక్ ఉర్ రహమాన్,అంజద్ ఖాన్,రాహుల్,మోహిన్,సిరాజ్,అశోక్,గంగన్న, నరిగి ఆశన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డయల్ 100 ఫిర్యాదులపై త్వరగా స్పందించాలి

ఆర్గనైజన్, హోంగార్డ్స్ అడిషినల్ డీజీపీ స్వాతి లాక్రా




**హనుమకొండ, మహా;** డయల్ 100 నుండి వచ్చే ఫిర్యాదుల పై ఆయా స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని ఆర్గనైజన్, హోంగార్డ్స్ అడిషినల్ డీజీపీ అధికారులకు సూచించారు. వార్షిక తనీఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ తనీఖీకై గురువారం పోలీస్ అతిధి గృహానికి చేరుకున్న అడిషినల్ డీజీపీకి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవవందనం చేసారు. ఈ తనీఖీలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులతో సమావేశమయిన అడిషినల్ డీజీపీ ముందుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగం పనీతీరును, శాంతి భద్రత నియంత్రయణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా అడిషినల్ డీజీపీకి వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ డీజీపీ మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి వుంటుందని, మహిళ రక్షణకై ఏర్పాటయిన షీ టీం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, షీ టీంలో ఇచ్చే ఫిర్యాదుల విషయం అధికారులు సున్నితంగా వ్యహహరించాల్సి వుంటుందని తెలిపారు.

## బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేద్దాం

సభకు ఆరె కులస్తుల మద్దతు.. రాబోతున్నది బీసీల రాజ్యాధికారమే

బీసీ రాజకీయ యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ

బీసీ నేత, మాజీ కూడా చైర్మన్ , వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్



**వరంగల్, మహా:** హలో బీసీ, చలో వరంగల్ నినాదంతో ఫిబ్రవరి 2న హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికగా నిర్వహించనున్న బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేసేందుకు ఆరె కులస్తులు కృషి చేయ్యాలని బీసీ నేత , మాజీ కూడా చైర్మన్ ,వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ పిలుపునిచ్చారు. హనుమకొండలోని బాల సముద్రం ఆరె సంఘ భవనంలో నిర్వహించిన ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీసీ నేత , మాజీ కూడా చైర్మన్ ,వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ హాజరై, మాట్లాడుతూ హలో బిసి చలో వరంగల్.. ఫిబ్రవరి 2న జరిగే బీసీ రాజకీయ యుద్ధభేరికి సభకి తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ హాజరు కాబోతున్నారన్నారు. గత 30 ఏళ్ల నుండి బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు.2028 లో బీసీ రాజ్యం రాబోతుందని అన్నారు. అనంతరం కార్య సంక్షేమ సంఘం ముఖ్య నాయకులతో కలిసి బీసీ రాజకీయ యుద్ధభేరి పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆరె కులస్తులు బీసీ రాజకీయ యుద్ధభేరి సభకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం వేణు మాధవ్,ఆరె సంక్షేమ సంఘం రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోర్తాల చందర్ రావు, తెలంగాణ బిసి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు సోమిడి అంజన్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఇంగ్లె శివాజీ, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వజ్ర కిషన్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు కొల్లూరి కండె రావు,నాయకులు దుమాల సుధాకర్,కౌడగాని నర్సింగరావు,లోనే దీపక్ జి, హింగే భాస్కర్, సుధాకర్, నిరంజన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో బీజేపీకి షాక్

కాంగ్రెస్‌లో చేరిన సీనియర్ నాయకులు మేకల అశోక్



**ఆదిలాబాద్ మహా:** ఆదిలాబాద్ లో బీజేపీ కి షాక్ తగిలింది.జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు,గంగపుత్ర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, బీజేపీ నాయకులు మేకల అశోక్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. గురువారం ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో ప్రజాసేవా భవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తమ కులానికి కార్పోరేషన్ ను ఏర్పాటు చేసి ఏ ప్రభుత్వమూ చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని అందుకే ఆకర్షితున్నై పార్టీ లో చేరినట్టు అశోక్ తెలిపారు.కొద్దిరోజుల్లోనే పెద్ద ఎత్తున తమ కుల బాంధవులను కాంగ్రెస్ లో చేర్పించేందుకు కృషి చేస్తానన్నారు. సీనియర్ బీజేపీ నాయకులు తన పార్టీ లోకి రావడం సంతోషంగా ఉందని మున్ముందు ఇంకా భారీ చేరికలు కాంగ్రెస్ లో ఉంటాయన్నారు. వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికలు,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్లు బండారి సతీష్,ఆవుల వెంకన్న నాయకులు ఎం.ఏ షకీల్,బూర్ల శంకరయ్య, దాసరి ఆశన్న,కొండూరి రవి,అల్చెట్టి నాగన్న,ప్రశాంత్,మొహమ్మద్ రఫీక్,పత్తి ముజ్జు,తమ్మల చందు,రాజా లింగన్న,ఎం.ఏ కయ్యుమ్,క్యాతం శివ ప్రసాద్ రెడ్డి, దర్శనాల చంటి,నలిమేల పోతా రెడ్డి,సమీ ఉల్లా ఖాన్,సాహెబ్రావు,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటిస్తేనే అనుమతుల మంజూరు

బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

**వరంగల్, మహా:** భవన నిర్మాణ దారులు నిర్దేశిత టిఎస్బి పాస్ నిబంధనలు పాటిస్తేనే అనుమతుల మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే స్పష్టం చేశారు. గురువారం నగర పరిధి లోని పలు ప్రాంతాల్లో లే అవుట్ ల ఏర్పాటు బిల్డింగ్ నిర్మాణ అనుమతులకై పలువురు దరఖాస్తు చేసుకున్న నేపథ్యం లో వాటికి అనుమతుల మంజూరు కోసం కమిషనర్ గురువారం క్షేత్ర స్థాయి లో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా లే ఔట్ అనుమతుల జారీ కోసం అమ్మవారి పేట మడికొండ ప్రాంతాల్లో భవన నిర్మాణ అనుమతుల జారీ కోసం వడ్డే పల్లి ప్రాంతం లో కమిషనర్ పర్యటించి కొలతలు వేసి సమాచారాన్ని ధృవీకరించి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధి లో నిర్మాణాలు చేపట్టే వారు ఖచ్చితంగా చట్టం లో పేర్కొన్న నిబంధనలు పాటిస్తేనే అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ అసిస్టెంట్ సిటీ ప్లానర్లు ఎర్షాద్ , రజిత తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైన అమెజాన్




టెక్ ప్రపంచంలో ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. కృత్రిమ మేధ (ఏఐ) రాక, ఆర్థిక మందగమనం, వ్యయ నియంత్రణ చర్యల పేరిట టెక్ దిగ్గజాలు మెటా, ఫేస్‌బుక్, అమెజాన్, గూగుల్ సహా పలు కంపెనీలు లేఆఫ్స్‌కు తెగబడుతున్నాయి. ఆయా సంస్థలు గత ఐదేళ్లలో వేల సంఖ్యలో ఉద్యోగులకు (employees) లేఆఫ్స్ ప్రకటించాయి. కొలువుల కోత ఎప్పుడు తమకు ఎసరు పెడుతుందనే గుబులుతో టెకీలు బిక్కుబిక్కుమంటున్నారు. ఇక కొత్త ఏడాదిలోనూ కొలువుల కోత సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాయి. తాజాగా ఇకామర్స్ దిగ్గజ సంస్థ అమెజాన్ (Amazon) మరోసారి భారీ స్థాయిలో ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైంది. తాజారౌండ్‌లో కమ్యూనికేషన్ విభాగానికి చెందిన ఉద్యోగులను ఇంటికి పంపించేందుకు రెడీ అయ్యింది. కార్యాచరణను సమర్థవంతంగా మార్చడంతో పాటు ఖర్చులను తగ్గించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. అమెజాన్ కార్యకలాపాల సమర్థతను పెంచేందుకు ఉద్యోగుల తొలగింపు సహాయపడుతుందని కంపెనీ అభిప్రాయపడింది. లేఆఫ్స్‌కు గురైన ఉద్యోగులకు అవసరమైన సాయం చేస్తామని తెలిపింది. కాగా, అమెజాన్ సీఈఓగా ఆండీ జస్సీ (Andy Jassy) బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కంపెనీ పునరుద్ధరణ చర్యల్లో భాగంగా వరుసగా ఉద్యోగుల తొలగింపులను ప్రకటిస్తూనే ఉంది. సంస్థ వ్యయ తగ్గింపు చర్యల్లో భాగంగా 2022లో ఏకంగా 27,000 మంది ఉద్యోగులను తొలగించింది. అయితే, తాజా రౌండ్‌లో ఎంత మందిపై ప్రభావం ఉంటుందన్నది మాత్రం తెలియరాలేదు.

# ఈవీలదే భవిష్యత్తు


## ప్రతీ 10 మందిలో ఆరుగురు ఎలక్ట్రిక్ వెహికిల్స్‌నే కొనేందుకు మొగ్గు

## టీసీఎస్ అంతర్జాతీయ అధ్యయనంలో వెల్లడి

**న్యూఢిల్లీ, జనవరి 29:** భారత్‌సహా వివిధ దేశాల్లో విద్యుత్తు ఆధారిత వాహనాల (ఈవీ)దే భవిష్యత్తు అని ఓ అంతర్జాతీయ అధ్యయనం చెప్తున్నది. దేశీయ ఐటీ రంగ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) చేపట్టిన సర్వేలో ప్రతీ 10 మందిలో ఆరు లేదా ఏడుగురు (సర్వేలో పాల్గొన్న 64 శాతం మంది) తాము కొనాలనుకునే లేదా కొనబోయే తదుపరి వాహనం ఎలక్ట్రిక్ వెహికిలేనని చెప్పడం గమనార్హం. అయితే 60 శాతం మంది ఈవీలకు చార్జింగ్ సదుపాయాల కొరత వేధిస్తున్నదని అభిప్రాయపడ్డారు. అమెరికా, కెనడా, బ్రిటన్, ఐర్లాండ్, బెల్జియం, డెన్మార్క్, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, నెదర్లాండ్స్, నార్వే, స్వీడన్, స్విట్జర్లాండ్, చైనా, ఇండియా, జపాన్, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ దేశాల్లో 'టీసీఎస్ ఫ్యూచర్‌రెడీ ఈమొబిలిటీ స్టడీ 2025' పేరిట ఈ సర్వే జరిగింది. వాహనదారులతోపాటు రవాణా, చార్జింగ్ ఇన్‌ఫ్రా తదితర రంగాలవారు కూడా పాల్గొన్నట్టు టీసీఎస్ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ సందర్భంగా సుమారు రూ.35 లక్షల (40వేల డాలర్లు)తో ఓ ఈవీని కొనేందుకు సిద్ధంగా ఉన్నామని 56 శాతం మంది తెలిపారు.

### ఇలా చేస్తే అమ్మకాలు..

మెరుగైన బ్యాటరీ టెక్నాలజీ, వేగంగా చార్జింగ్, ఆకర్షణీయ డిజైన్, ఎక్కువ మైలేజీ వంటివి ఈవీల కొనుగోళ్లను ఇంకా పెంచగలవని ఈ అధ్యయనంలో పాల్గొన్న 90 శాతం తయారీదారులు అభిప్రాయపడ్డారు. అలాగే వీరిలో 74 శాతం మంది ఈవీ మార్కెట్ వృద్ధికి ప్రధాన అవరోధంగా చార్జింగ్ సదుపాయాల కొరతేనని పేర్కొన్నారు. చార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాగుంటే సేల్స్ దూసుకుపోతాయన్న నమ్మకాన్ని కనబర్చారు. 60 శాతం మంది వాహన వినియోగదారులూ ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. చార్జింగ్ పాయింట్లు పెంచాల్సి ఉందన్నారు. ఇక అమెరికాలో 72 శాతం మంది ఈవీల కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నారు. సింగిల్ చార్జింగ్‌పై 200300 కిలోమీటర్ల శ్రేణిలో మైలేజీ ఇచ్చే ఈవీలను కొంటామని 41 శాతం మంది చెప్తున్నారు.



# ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డుతో

# ఇవీ ఆఫర్లు.. బెనిఫిట్లు..!

గతంతో పోలిస్తే ప్రస్తుతం క్రెడిట్ కార్డుల వినియోగం పెరిగింది. ఈకామర్స్ లావాదేవీల్లో డిస్కౌంట్‌లు, క్యాష్ బ్యాక్ రివార్డులు, వెల్‌కం బోనస్ తదితర రాయితీలు ఇవ్వడంతో క్రెడిట్ కార్డుల వాడకం ఎక్కువైంది. ఆయా ఈకామర్స్ సంస్థలు కూడా వివిధ బ్యాంకులతో కలిసి క్రెడిట్ కార్డులు జారీ చేస్తున్నాయి. ఆ జాబితాలోకి వస్తుంది ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు వస్తుంది. ఫ్లిప్‌కార్ట్ వంటి ఈకామర్స్ ప్లాట్‌ఫామ్‌తోపాటు క్లియర్ ట్రిప్ వంటి దాని అఫిషియల్ పార్టనర్స్‌తో షాపింగ్ ఎక్స్‌పీరియెన్స్ పెంపుదలకు ఫ్లిప్‌కార్ట్ యాక్సిక్ బ్యాంక్ క్రెడిట్ కార్డు ఉపకరిస్తుంది. కస్టమర్లకు పారదర్శకంగా క్రెడిబుల్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా నిరంతరాయ షాపింగ్ సౌకర్యం కల్పించడమే ఈ క్రెడిట్ కార్డు లక్ష్యం. ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు తీసుకోవడానికి వార్షిక ఫీజు రూ.500. ఈ కార్డు ద్వారా వచ్చే క్యాష్‌బ్యాక్ బెనిఫిట్లు, ఇతర ఆఫర్లు తెలుసుకుందాం.

- ఫ్లిప్‌కార్ట్, క్లియర్ ట్రిప్ కొనుగోళ్లపై ఐదు శాతం క్యాష్‌బ్యాక్.
- స్విగ్గీ, ఉబెర్, పీవీఆర్ వంటి సెలెక్టెడ్ పార్టనర్స్‌తో లావాదేవీలపై నాలుగు శాతం క్యాష్‌బ్యాక్.
- ఇతర లావాదేవీలపై ఒకశాతం క్యాష్ బ్యాక్ ఇక ఫ్లిప్‌కార్ట్ యాక్సిక్ బ్యాంక్ క్రెడిట్ కార్డు తొలి ట్రాన్సాక్షన్ మీద రూ.500 విలువైన ఫ్లిప్‌కార్ట్ ఓచర్.
- గోబిబో (Goibibo), అమెజాన్ ఫ్రెష్ (Amazon Fresh), మేక్ మై ట్రిప్ (MakeMyTrip) వంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ లావాదేవీలపై ప్రతి బుధవారం స్పెషలాఫర్లు.
- ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీ ఆర్డర్లపైనా డిస్కౌంట్




### ప్రీమియం యూజర్లకు ఎక్స్‌క్లూజివ్ సర్వీసులు

ఎయిర్‌పోర్ట్ లాంజ్ సర్వీస్: విమానాశ్రయాల్లో దేశీయ లాంజ్‌ల్లో ప్రతియేటా నాలుగు కాంప్లిమెంటరీ సర్వీస్. ప్రతి మూడు నెలల్లో కనీసం రూ.50 వేలు ఖర్చు చేసిన క్రెడిట్ కార్డు యూజర్లకు ఈ సర్వీస్

**ఇంధన లావాదేవీలపై సర్‌చార్జీలో మాఫీ :** ఇంధన వినియోగ లావాదేవీలపై ఒక శాతం సర్‌చార్జీ మాఫీ. ప్రతి నెలా రూ.400 నుంచి 4,000 వరకూ తప్పనిసరి లావాదేవీలు జరపాలి. ఇంధన వినియోగ లావాదేవీపై గరిష్టంగా రూ.400 బెనిఫిట్ లభిస్తుంది.

**డైనింగ్ ఔట్ డిస్కౌంట్లు :** సెలెక్టెడ్ పార్టనర్ రెస్టారెంట్లలో ఫ్లిప్‌కార్ట్ యాక్సిక్ బ్యాంక్ క్రెడిట్ కార్డు వాడకంపై 15 శాతం డిస్కౌంట్ పొందొచ్చు. యూజర్లు ఈ సర్వీసులను ఎంచుకునే ముందు షరతులు, నిబంధనలను జాగ్రత్తగా చదవాల్సి ఉంటుంది. నిరంతరాయ ఈఎంఐ కన్వర్షన్ సర్వీస్: ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డు యూజర్లు.. ఫ్లిప్‌కార్ట్‌లో రూ.2,500 కంటే ఎక్కువ లావాదేవీలపై ఈజీ ఈఎంఐ ఆప్షన్. ఈ లావాదేవీలో ఖర్చు చేసిన మొత్తం మనీ సమాన ఈఎంఐల ద్వారా చెల్లించాలి.

### క్రెడిట్ కార్డ్‌కు దరఖాస్తు అర్హతలు ఇవీ

1870 ఏళ్ల మధ్య వయస్సు గల వారు ఈ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. భారతీయులై ఉండటంతో పాటు నికరమైన ఆదాయం కలిగి ఉన్న వారు క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ క్రెడిట్ కార్డు కోసం సంబంధిత యూజర్లు వారి పాన్ కార్డ్, లేటెస్ట్ శాలరీ స్లిప్స్, ఫామ్16 లేదా ఐటీఆర్ ఫైలింగ్ డాక్యుమెంట్స్, ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, యుటిలిటీ బిల్స్, ఓటర్ గుర్తింపు కార్డు వంటి పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.

### ఈ క్రెడిట్ కార్డ్‌తో ఉపయోగాలిలా

ఫ్లిప్ కార్ట్‌లో లావాదేవీలు జరిపే వారికి ఈ 'ఫ్లిప్‌కార్ట్ యాక్సిక్ బ్యాంక్ క్రెడిట్ కార్డు' ఉపయోగంగా ఉంటుంది. దేశీయంగా, అంతర్జాతీయంగా విమాన ప్రయాణం చేసే వారి కోసం పర్యటనల్లో రెస్టారెంట్లలో బస చేసే వారికి ఈ క్రెడిట్ కార్డు ఉపకరిస్తుంది. బెటర్ లైఫ్ స్టైల్, కుటుంబ బడ్జెట్ పట్ల శ్రద్ధ వహించే వారు కూడా ఈ క్రెడిట్ కార్డుతో బెనిఫిట్ పొందొచ్చు.



# దేశం-విదేశం


NATIONAL-INTERNATIONAL



# నాలుగేళ్ల బాలుడికి హెచ్‌ఎంపీవీ..

## గుజరాత్‌లో 8కి చేరిన కేసుల సంఖ్య

**అహ్మదాబాద్:** నాలుగేళ్ల బాలుడికి హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ (HMPV) సోకింది. ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. బాలుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని చెప్పారు. గుజరాత్‌లో ఈ కేసుల సంఖ్య 8కి చేరినట్లు వెల్లడించారు. జనవరి 28న అహ్మదాబాద్‌లోని గోటా ప్రాంతానికి చెందిన నాలుగేళ్ల బాలుడు జ్వరం, దగ్గుతో బాధపడ్డాడు. ఎస్‌జీవీపీ ఆసుపత్రిలో అడ్మిట్ కావడంతో వైద్య పరీక్షలు నిర్వహించారు. దీంతో ఆ బాలుడికి హెచ్‌ఎంపీవీ సోకిందని అదే రోజున నిర్ధారించినట్లు అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారి తెలిపారు. ఆ బాలుడు ఇటీవల విదేశాల్లో ప్రయాణించినట్లు చెప్పారు. కాగా, గుజరాత్‌లో ఇప్పటి వరకు 8 హెచ్‌ఎంపీవీ కేసులు నమోదయ్యాయి. అహ్మదాబాద్‌లో ఏడు, సబర్కాంత జిల్లాలో ఒక కేసు వెలుగుచూశాయి. అహ్మదాబాద్‌లోని ఆసుపత్రుల్లో చేరిన ఆరుగురు రోగులను పూర్తిగా కోలుకున్న తర్వాత డిశ్చార్జ్ చేసినట్లు అధికారులు వెల్లడించారు.




# నాకు హెలికాప్టర్ సమకూర్చండి..

## జిల్లా కలెక్టర్‌కు ఓ వ్యక్తి వినతి..!

సాధారణంగా ప్రజల సమస్యలు వినేందుకు అధికారులు సమావేశం ఏర్పాటు చేస్తే.. తమకు తాగునీటి సౌకర్యం లేదనో.. విద్యుత్ సౌకర్యం లేదనో.. లేదంటే రోడ్లు సరిగా లేవనో.. సంక్షేమ పథకాలు అందడం లేదనో ఫిర్యాదులు చేస్తుంటారు. కానీ రాజస్థాన్ లోని బర్మేర్ జిల్లా లో ఓ గ్రామానికి చెందిన మంగీలాల్ అనే వ్యక్తి వింత కోరిక కోరాడు. తనకు హెలికాప్టర్ సమకూర్చాలని అడిగాడు. దాంతో అధికారులు షాకయ్యారు. వివరాల్లోకి వెళ్తే.. బర్మేర్ జిల్లా కలెక్టర్ టీనా దాబి ప్రజల సమస్యలు వినేందుకు జిల్లా కేంద్రంలో జనవరి 28న సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి పలు గ్రామాల నుంచి ప్రజలు వచ్చారు. అందరూ వారివారి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మంగీలాల్ కూడా తన సమస్యను విన్నవించాడు. 'మేడం నేను నా ఇంటి నుంచి రాకపోకలు సాగించేందుకు హెలికాప్టర్ కావాలి' అని అడిగాడు. దాంతో కలెక్టర్‌తో సహా ఆ సమావేశంలో ఉన్న అధికారులు, ప్రజలు కంగుతిన్నారు. ఇదేం వింత కోరిక అని ఆశ్చర్యపోయారు. ఇంతలో కలెక్టర్ టీనా దాబి



కలుగజేసుకుని 'హెలికాప్టర్ ఎందుకు..?' అని ప్రశ్నించారు. దాంతో ఆ వ్యక్తి బదులిస్తూ.. 'గ్రామంలో కొందరు రైతులు మా ఇంటికి వెళ్లే మార్గాన్ని ఆక్రమించుకున్నారు. ఇప్పుడు నేను ఇంటికి వెళ్లడానికి దారి లేకుండా పోయింది. అందుకే హెలికాప్టర్ సమకూరిస్తే.. రోజూ హెలికాప్టర్‌లో రాకపోకలు సాగిస్తా' అని చెప్పాడు. దాంతో మంగీలాల్ మాట్లాడిన దాంట్లో న్యాయం ఉందని అర్థం చేసుకున్న కలెక్టర్ టీనా దాబి.. సానుకూలంగా స్పందించారు. వెంటనే ఆక్రమణలను తొలగించి సదరు వ్యక్తి ఇంటికి దారి ఇవ్వాలని సబ్ కలెక్టర్ బద్రినారాయణను ఆదేశించారు. దాంతో సబ్ కలెక్టర్ బద్రి నారాయణ కేవలం మూడు రోజుల్లోనే సమస్యను పరిష్కరించారు. రైతులతో మాట్లాడి ఆ ఆక్రమణలను తొలగింపజేశారు. మంగీలాల్ ఇంటికి బాట సౌకర్యం కల్పించారు.

# ఒడిశా ప్రభుత్వం కీలక నిర్ణయం..

## ఫిబ్రవరి 4 వరకు కుంభమేళాకు బస్సులు రద్దు



**భువనేశ్వర్:** ఒడిశా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. మహా కుంభమేళా కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు సర్వీసులను ఫిబ్రవరి 4 వరకు రద్దు చేసింది. అనివార్య పరిస్థితుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఒక ఉత్తర్వులో పేర్కొంది. మహా కుంభమేళా, అయోధ్యకు వెళ్లే ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు సర్వీసులను ఫిబ్రవరి 4 వరకు తక్షణమే రద్దు చేస్తున్నట్లు ఒడిశా ఆర్టీసీ తెలిపింది. తాజా అప్‌డేట్‌ను అధికారిక వెబ్‌సైట్, సోషల్ మీడియాలో సమాచారం ఇస్తామని పేర్కొంది. ఈ మేరకు గురువారం ఒక నోటీస్‌ను జారీ చేసింది. అయితే ఫిబ్రవరి 26 వరకు మహా కుంభమేళాకు ప్రత్యేక బస్సు సర్వీసులు నిర్వహించాలని గతంలో నిర్ణయించింది. కాగా, ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. అయితే మౌని అమావాస్య సందర్భంగా త్రివేణి సంగమం వద్ద తోపులాట జరిగింది. ఈ సంఘటనలో 30 మంది భక్తులు మరణించారు. 60 మందికిపైగా గాయపడ్డారు. పలువురి జాడ కనిపించడంలేదు. అలాగే అగ్ని ప్రమాదాలు వంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒడిశా ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆ రాష్ట్రం నుంచి భక్తుల రద్దీని తగ్గించేందుకు మహా కుంభమేళాకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేసింది.



# భగవంత్ మాన్ ఢిల్లీ నివాసంపై రైడ్?


## ఆప్ ఆరోపణలను ఖండించిన పోలీసులు

**న్యూఢిల్లీ:** పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌కు చెందిన ఢిల్లీలోని అధికార నివాసంపై పోలీసుల రైడ్ జరిగిందని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆరోపించింది. కపుర్తలా హౌస్‌లోకి వెళ్లేందుకు పోలీసులు అక్కడకు చేరుకున్నారని పేర్కొంది. ఢిల్లీ సీఎం అతిషి ఈ మేరకు ఆగ్రహం వ్యక్తం చేశారు. పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌ను బీజేపీ లక్ష్యంగా చేసుకున్నదని ఆరోపించారు. 'ఢిల్లీలోని భగవంత్ మాన్ ఇంటిపై దాడి చేయడానికి ఢిల్లీ పోలీసులు చేరుకున్నారు. బీజేపీ వ్యక్తులు పట్టపగలే డబ్బులు, బూట్లు, బెడ్ షీట్లను బహిరంగంగా పంపిణీ చేస్తున్నారు. అయినప్పటికీ పోలీసులు వాటిని గమనించరు. ఎన్నికైన ముఖ్యమంత్రి నివాసంపై దాడిని వారు ఎంచుకుంటారు' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మరోవైపు ఆప్ ఆరోపణలను ఢిల్లీ పోలీసులు ఖండించారు. ఢిల్లీ ఎన్నికల కోసం ప్రచారం చేస్తున్న ఆప్ నేత, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ అధికారిక నివాసం కపుర్తలా హౌస్‌పై రైడ్ చేయలేదని స్పష్టం చేశారు. సీ విజిల్ పోర్టల్ ద్వారా అందిన ఫిర్యాదును దర్యాప్తు చేయడానికి రిటర్నింగ్ ఆఫీసర్ నేతృత్వంలోని బృందం అక్కడకు చేరుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. అయితే సెక్యూరిటీ సిబ్బంది లోనికి అనుమతించలేదని చెప్పారు.

# భార్యను చంపి.. తనను తాను

# కాల్చుకున్న సీఆర్‌పీఎఫ్ జవాన్

**భోపాల్:** సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) జవాన్ తన భార్యను గన్‌తో కాల్చి చంపాడు. ఆ తర్వాత తనను తాను కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ సంఘటన జరిగింది. బంగ్రాసియా ప్రాంతంలోని సీఆర్పీఎఫ్ బేస్‌లో 35 ఏళ్ల రవికాంత్ వర్మ జవాన్‌గా పనిచేస్తున్నాడు. మిస్రోడ్ ప్రాంతంలోని అద్దె ఫ్లాట్‌లో కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. కాగా, బుధవారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సీఆర్పీఎఫ్ జవాన్ రవికాంత్ ఫోన్ చేశాడు. తన భార్య రేణు వర్మను కాల్చి చంపినట్లు చెప్పాడు. ఆ తర్వాత తనను తాను కాల్చుకున్నాడు. మరోవైపు పోలీసులు వెంటనే ఆ ఇంటికి చేరుకున్నారు. జవాన్, అతడి భార్య రక్తపు మడుగులో పడి ఉండటం చూశారు. వారి పిల్లలైన రెండున్నర ఏళ్ల కుమార్తె, ఆరేళ్ల కుమారుడు ఒక గదిలో ఏడుస్తుండటాన్ని గమనించారు. కాగా, మృతదేహాల దగ్గర పడి ఉన్న సర్వీస్ రివాల్వర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారి మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం భోపాల్ ఎయిమ్స్‌కు తరలించారు. ఈ కేసుపై దర్యాప్తు కోసం సీఆర్పీఎఫ్ సహాయాన్ని కోరతామని పోలీస్ అధికారి వెల్లడించారు.



## పరాశక్తి ప్రతీకారం

విభిన్న కథాంశాలతో ప్రేక్షకుల్ని మెప్పిస్తుంటారు హీరో విజయ్ ఆంటోని. తాజాగా ఆయన నటిస్తున్న 25వ చిత్రాన్ని ప్రకటించారు. 'పరాశక్తి' అనే పేరుతో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నారు. ఈ సందర్భంగా బుధవారం టైటిల్ పోస్టర్‌ను విడుదల చేశారు. అరుణ్ ప్రభు ఈ చిత్రానికి దర్శకుడు. 'హృదయానికి హత్తుకునే కుటుంబ కథతో తెరకెక్కించబోతున్నాం. మాస్, అంశాలతో ఆకట్టుకుంటుంది. ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులతో భారీ వ్యయంతో తెరకెక్కించబోతున్నాం' అని మేకర్స్ తెలిపారు. వాగై చంద్రశేఖర్, సునీల్‌కృష్ణ, సెల్‌మురుగన్, తృప్తి రవీంద్ర తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: షెల్లీ కాలిస్ట్, సంగీతం: విజయ్ ఆంటోని, రచన-దర్శకత్వం: అరుణ్‌ప్రభు.





## పారితోషికం పెంచిందా?

దక్షిణాదిలో సాయిపల్లవికి అగ్ర హీరోలతో సమానమైన ఇమేజ్ ఉంది. అభిమానగణం కూడా ఎక్కువే. గత ఏడాది 'అమరన్' సినిమాలో సాయిపల్లవి నటనకు సర్వత్రా ప్రశంసలు దక్కాయి. ఈ చిత్రం మూడొందల కోట్లకుపైగా వసూళ్లను సాధించి ఆమె కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో సాయిపల్లవి తన పారితోషికాన్ని భారీగా పెంచిందని తమిళ మీడియాలో వార్తలొస్తున్నాయి. ప్రస్తుతం ఈ భామ తెలుగులో 'తండేల్'తో పాటు బాలీవుడ్‌లో రెండు చిత్రాల్లో నటిస్తున్నది. 'అమరన్' చిత్రానికి మూడుకోట్ల పారితోషికం అందుకున్న ఆమె..'తండేల్'కు ఐదు కోట్లు స్వీకరించిందని ప్రచారం జరుగుతున్నది. ఈ వార్తల్లో నిజానిజాలు ఎలా ఉన్నా సాయిపల్లవి గురించి బాగా తెలిసిన వారు మాత్రం ఆమెకు రెమ్యునరేషన్ పట్టింపులు అస్సలు ఉండవని చెబుతారు. సినిమాల విషయంలో మంచి కథలు, పాత్రలకే అధిక ప్రాధాన్యం ఇస్తుందని, పారితోషికం విషయంలో డిమాండ్ చేసిన సందర్భాలు లేవన్నది ఇండస్ట్రీ మాట. 'పడి పడి లేచె మనసు' సినిమా ఫెయిల్యూర్ కావడంతో ఆమె తన పారితోషికాన్ని కూడా వదులుకుందని అంటారు. సాయిపల్లవి నాగచైతన్యతో కలిసి నటించిన 'తండేల్' ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకురానుంది.



## రాజమౌళి సినిమాలో విలన్‌గా?

రాజమౌళి దర్శకత్వంలో మహేష్‌బాబు కథానాయకుడిగా పాన్ వరల్డ్ అడ్వెంచరస్ మూవీ తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ఇటీవలే హైదరాబాద్‌లో షూటింగ్ మొదలైంది. ఈ సినిమాలో వివిధ భారతీయ భాషలకు చెందిన అగ్రతారలతో పాటు హాలీవుడ్ స్టార్స్ కూడా నటించనున్నారని వార్తలొస్తున్నాయి. ముఖ్యంగా ప్రతినాయకుడి పాత్రను ఎవరు పోషిస్తారనే విషయం ఆసక్తికరంగా మారింది. రాజమౌళి తన సినిమాల్లో విలన్ పాత్రల్ని అత్యంత శక్తివంతులుగా చూపిస్తుంటారు. ఈ నేపథ్యంలో విలన్ క్యారెక్టర్ ఎవరనేది అభిమానుల్లో ఉత్సుకతను పెంచుతున్నది. మలయాళ అగ్ర నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటించనున్నారని ప్రచారం జరుగుతున్నది. తాజాగా ఈ వార్తలపై ఆయన స్పందించారు.'ప్రస్తుతం ఈ అంశానికి సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అన్నీ ఫైనలైజ్ అయ్యాక చిత్రబృందం ఆ వివరాలను మీతో పంచుకుంటుంది' అని సమాధానమిచ్చారు. దీంతో ఆయన ఈ సినిమాలో ప్రతినాయకుడి పాత్రను పోషించే అవకాశాలున్నాయని భావిస్తున్నారు. రాజమౌళిమహేష్‌బాబు సినిమాలో విలన్‌గా బాలీవుడ్ నటుడు జాన్‌అబ్రహమ్ పేరును కూడా పరిశీలిస్తున్నారని మంబయి సినీ వర్గాల్లో వినిపిస్తున్నది.




## ఫిబ్రవరిలో యాక్షన్ షురూ

ఎన్టీఆర్ కథానాయకుడిగా 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో పాన్ ఇండియా చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీప్రొడక్షన్స్ పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయి. తాజా సమాచారం ప్రకారం ఫిబ్రవరిలో ఈ సినిమా సెట్స్‌మీదకు వెళ్తుందని తెలిసింది. ఎన్టీఆర్‌ను అత్యంత శక్తివంతంగా ఆవిష్కరిస్తూ ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా దర్శకుడు ప్రశాంత్‌నీల్ ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని చెబుతున్నారు. ఈ సినిమాకు 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతున్నది. త్వరలో టైటిల్‌ను అధికారికంగా ప్రకటించే అవకాశముంది. ఇదిలా వుండగా ఎన్టీఆర్- హృతిక్‌రోషన్ నటిస్తున్న మల్టీస్టారర్ 'వార్-2' షూటింగ్ పూర్తిచేసుకుంది. ఈ ఏడాదే ప్రేక్షకుల ముందుకురానుంది.



# క్రీడా వార్తలు | SPORTS NEWS





## ఫిబ్రవరి 16న చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభోత్సవ వేడుకలు..!

### రోహిత్ లాహోర్‌కు వెళ్లేది అనుమానమే..?

పాకిస్థాన్ వేదికగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ జరుగనున్నది. ఫిబ్రవరి 19 నుంచి టోర్నీ జరుగనున్నది. అంతకు ముందు 16న లాహోర్‌లో చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభోత్సవం జరుగనున్నది. అయితే, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రారంభోత్సవానికి హాజరవుతాడా? లేదా తెలియాల్సి ఉంది. సమాచారం మేరకు.. బీసీసీఐ రోహిత్‌ను లాహోర్‌కు పంపేందుకు అవకాశం లేదని తెలుస్తుంది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రెస్ కాన్ఫరెన్స్, ఫొటోషూట్ కోసమైనా లాహోర్‌కు వస్తారా ? లేదా అన్న విషయంలో ఐసీసీ, పీసీబీ స్పష్టత ఇవ్వలేదు. ఈ విషయంలో బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో ఆసక్తికరంగా మారింది.

**ఏం చెప్పని ఐసీసీ**

ఫిబ్రవరి 19న కరాచీలోని నేషనల్ స్టేడియంలో పాకిస్థాన్ న్యూజిలాండ్ మధ్య తొలి మ్యాచ్ ముందు షెడ్యూల్ చేసిన కార్యక్రమాల జాబితాకు చైర్మన్ మోహ్సిన్ నఖ్వీ ఆమోదం తెలిపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఫిబ్రవరి 7న గడాఫీ స్టేడియాన్ని పీసీబీ పునః ప్రారంభించనున్నది. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి షాబాజ్ షరీఫ్‌ను, 11న కరాచీలో నేషనల్ స్టేడియం పునః ప్రారంభోత్సవానికి అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీని అతిథిగా ఆహ్వానించారు. ఫిబ్రవరి 16న లాహోర్‌లో జరిగే కెప్టెన్ల ప్రెస్ కాన్ఫరెన్స్, ఫొటోషూట్ కోసం పీసీబీ, ఐసీసీ షెడ్యూల్‌ను రూపొందించినట్లుగా సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రారంభోత్సవ కార్యక్రమం చారిత్రాత్మక లాహోర్ కోటలోని హుజురి బాగ్‌లో జరుగుతుంది. బోర్డుల అధికారులు, ప్రముఖులు, క్రీడా దిగ్గజాలు, ప్రభుత్వ అధికారులను ఆహ్వానించనున్నారు.

**టీమిండియా షెడ్యూల్ ఇలా..**

ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో భారత్ తన మొదటి లీగ్ దశ మ్యాచ్ ఆడనుంది. ఫిబ్రవరి 23న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడుతుంది. ఆ తర్వాత టీమిండియా జట్టు వారం పాటు విరాం దొరుకుతుంది. మార్చి 2న న్యూజిలాండ్‌తో మ్యాచ్ ఆడుతుంది. భారత జట్టు చివరిసారిగా 2013లో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని గెలిచింది. అప్పుడు మహేంద్ర సింగ్ ధోనీ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నారు. 2002లో వర్షం కారణంగా ఫైనల్ రద్దయ్యింది. ఆ సమయంలో భారత్, శ్రీలంక జట్లను సంయుక్తంగా విజేతలుగా నిలిచాయి. భారత జట్టు మొత్తం నాలుగు సార్లు ఫైనల్‌కు చేరింది. 2000, 2017లో టీమిండియా చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు చేరింది.

**ఎనిమిది జట్లు బరిలో..**

ఛాంపియన్స్ ట్రోఫీలో ఎనిమిది జట్లు పాల్గొననుండగా.. మొత్తం 15 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈసారి మ్యాచులను పాకిస్తాన్, దుబాయి ఆతిథ్యం ఇస్తాయి. భారత జట్టు అన్ని గ్రూప్ దశ మ్యాచులు దుబాయిలోనే జరుగుతాయి. అయితే, మిగిలిన జట్ల మ్యాచ్‌లు పాకిస్తాన్‌లో మాత్రమే జరుగుతాయి. ఈ టోర్నమెంట్ 19 రోజుల పాటు కొనసాగుతుంది. పాకిస్థాన్‌లోని రావల్పిండి, లాహోర్, కరాచీ స్టేడియాల్లో మ్యాచ్‌లను నిర్వహిస్తాయి. పాకిస్తాన్‌లోని ప్రతి మైదానంలో మూడు గ్రూప్ మ్యాచులు జరుగుతాయి. భారత్‌లోనే పాల్గొనే మూడు గ్రూప్ మ్యాచ్‌లు, మొదటి సెమీ ఫైనల్ దుబాయిలో జరుగుతాయి.

## క్రికెటర్ సిరాజ్‌తో నటి మహిరా డేటింగ్..?

### వార్తలపై క్లారిటీ ఇచ్చిన నటి తల్లి..!

భారత్‌లో క్రికెట్‌కు, సినిమా ఇండస్ట్రీకి మధ్య మంచి సంబంధాలే ఉన్నాయి. పలువురు నటీమణులు క్రికెటర్లతో కలిసి డేటింగ్ చేసిన సందర్భాలు ఉన్నాయి. మరికొందరు పెళ్లిళ్లు చేసుకొని జీవితంలో సెటిల్ అయిన వారున్నారు. ఈ క్రమంలోనే పలువురు క్రికెటర్లు, హీరోయిన్లు ఎక్కడ కలిసి కనిపించినా వారి మధ్య ఏదో ఉందన్న వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. టీమిండియా క్రికెటర్, హైదరాబాదీ బౌలర్ మహ్మద్ సిరాజ్‌తో ఓ నటి డేటింగ్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఇటీవల బాలీవుడ్ సింగర్ జనై భోస్లేతో రిలేషన్ వార్తలు రాగా.. తనకు సోదరిలాంటిదని సిరాజ్ క్లారిటీ ఇచ్చాడు. తాజాగా బిగ్‌బాస్13 ఫేమ్ మహిరా శర్మతో డేటింగ్‌లో ఉన్నారని.. ఈ విషయాన్ని సిరాజ్, మహిరా సన్నిహితులు ధ్రువీకరించినట్లుగా వార్తలు వచ్చాయి. అయితే, వీరిద్దరూ ఎక్కడా కలిసి కనిపించలేదు. సోషల్ మీడియాలోనూ ఒకరినొకరు ఫాలో అవుతుండడంతో పాటు ఫొటోలను లైక్ చేయడంతో పాటు కామెంట్స్ చేశారు. దాంతో వీరి మధ్య సమ్ థింగ్ సమ్ థింగ్ జరుగుతుందంటూ రూమర్స్ మొదలయ్యాయి. హైదరాబాదీ బౌలర్ టీమిండియా జాతీయ జట్టుతో రాణిస్తున్నాడు. ఇటీవల ఆస్ట్రేలియాలో పర్యటించిన విషయం తెలిసిందే. మహిరా శర్మ హిందీ, పంజాబీ టెలివిజన్ షోలో నటించింది. జమ్మూ నుంచి ఇండస్ట్రీకి వచ్చింది. 2017లో యారోన్ కా తషాన్ సీరియల్‌తో బుల్లితెరకు పరిచయమైంది. ఆ తర్వాత నాగిన్, బెపనా ప్యార్, కుండలి భాగ్య తదితర సీరియల్స్‌లో కనిపించింది. 2023లో లెహంబర్ గిన్ని సినిమాలో నటించింది. బిగ్‌బాస్13 సీజన్‌లో పాల్గొని పాపులారిటీ సాధించింది. సిరాజ్‌మహిరా డేటింగ్ వార్తలపై ఆమె తల్లి సానియా శర్మ స్పందించింది. ఈ విషయంలో విలేకరులు ప్రశ్నించగా.. అసలు మీరేం మాట్లాడుతున్నారు.. బయటి వ్యక్తులు ఏవో చెబుతుంటారని మండిపడింది. తన కూతురు ఓ సెలబ్రిటీ అని.. అభిమానులు ఆమెకు ఎవరితోనో సంబంధాలు అంటగడుతుంటారని.. వాటిని నమ్ముతారా? అవన్నీ అవాస్తవంటూ డేటింగ్ వార్తలను కొట్టిపడేశారు.






## చాంపియన్స్ ట్రోఫీకి స్టేడియాల నిర్మాణం డౌటే..?

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఈ ఏడాది పాకిస్థాన్ వేదికగా జరునున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి 19 నుంచి చాంపియన్స్ ట్రోఫీ మ్యాచులు ప్రారంభం కానుండగా.. 16న ప్రారంభోత్స వేడుకలు అట్టహాసంగా జరుగనున్నాయి. టీమిండియా మ్యాచులు దుబాయిలో ఆడుతుంది. చాలా సంవత్సరాల తర్వాత ఐసీసీ ఈవెంట్ పాకిస్థాన్‌లో జరుగుతుండడంతో.. స్టేడియాలను పునరుద్ధరిస్తున్నారు. చాంపియన్స్ ట్రోఫీ మొదలయ్యే నాటికి స్టేడియాల పునరుద్ధరణ పనులు పూర్తవడం కష్టంగానే తెలుస్తున్నది. గడువుకు ముందే పనులు పూర్తి చేయడం అసాధ్యమని పాక్ మీడియా పేర్కొంది. కరాచీ, లాహోర్, రావల్పిండి చాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యం ఇవ్వనున్నాయి. పాక్‌కు చెందిన 'డాన్' పత్రిక గడువులోగా స్టేడియాలు సిద్ధమయ్యేందుకు ఛాన్స్ లేదని పేర్కొంది. అదే సమయంలో సోషల్ మీడియాలో స్టేడియాల పనులకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు వైరల్‌గా మారాయి. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో స్టేడియాలను పునరుద్ధరిస్తామని పీసీబీ పేర్కొంది. ప్రాథమిక సౌకర్యాలు సైతం సకాలంలో సిద్ధం చేయడం కూడా సవాల్‌గా కనిపిస్తున్నది. జనవరి 31 నాటికి స్టేడియాల పునరుద్ధరణ పనులు పూర్తి చేస్తామని పీసీబీ బోర్డు ప్రకటించింది. ప్రస్తుతం ఇది సాధ్యమయ్యే అవకాశం కనిపించడం లేదు. అయితే, సిబ్బంది మాత్రం పనులన్నీ పూర్తి చేసి గడువులోగా అప్పగిస్తామని విశ్వాసం వ్యక్తం చేసినట్లు డాన్ పేర్కొంది.

## ఉస్మాన్ ఖవాజా డబుల్ సెంచరీ

**గాలే:** శ్రీలంకతో జరుగుతున్న ఫస్ట్ టెస్ట్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా డబుల్ సెంచరీ చేశాడు. అతను 232 రన్స్ చేసి ఔటయ్యాడు. ఫస్ట్ బ్యాటింగ్ చేస్తున్న ఆస్ట్రేలియా తాజా సమాచారం ప్రకారం 143 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 600 రన్స్ చేసింది. శ్రీలంకలో సచిన్ చేసిన డబుల్ సెంచరీ రికార్డును ఖవాజా బ్రేక్ చేశాడు. 2010లో సచిన్ 37 ఏళ్ల వయసులో డబుల్ సెంచరీ నమోదు చేశాడు. ఆ మ్యాచ్లో అతను 347 బంతుల్లో 203 రన్స్ చేశాడు. అయితే ఖవాజా 38 ఏళ్ల వయసులో డబుల్ సెంచరీ చేయడం విశేషం. 15 ఏళ్ల క్రితం సచిన్ నమోదు చేసిన ఓల్డెస్ట్ ప్లేయర్ రికార్డును ఖవాజా బ్రేక్ చేశాడు. శ్రీలంకలో డబుల్ సెంచరీ స్కోర్ చేసిన తొలి ఆసీస్ బ్యాటర్‌గా కూడా ఖవాజా నిలిచాడు. టెస్టుల్లో ఆస్ట్రేలియా తరపున మైఖేల్ స్లేటర్ అత్యధికంగా 219 రన్స్ చేయగా, ఇప్పుడు ఆ రికార్డును ఖవాజా దాటేశాడు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com